నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
25 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల




12 లో...

## అవినీతి పార్టీ అంతమే కూటమి లక్ష్యం: అనగాని




## జనహోరు నడుమ దామచర్ల జనార్ధన్ నామినేషన్

12 లో...



## రాష్ట్రంలో కూటమిదే అధికారం

### చంద్రబాబు సీఎం కావడం రాష్ట్రానికి అవశ్యం

### యద్దనపూడి మండలం ప్రచారంలో ఎమ్మెల్యే ఏలూరి

యద్దనపూడి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగు దేశం జనసేన బిజెపి ఓటమిదే అధికారం అని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం యద్దనపూడి మండల పరిధిలోని యనమదల, అనంతవరం, సురవరపు పల్లెలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం మళ్లీ గాడిలో పడాలంటే మళ్లీ బాబు సీఎం కావాల న్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం మళ్ళీ ప్రగతి బాట పడుతుందని ఏలూరి పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు పిల్లల భవిష్యత్తు కోసం

## అట్టహాసంగా ముత్తుముల అశోక్‌రెడ్డి నామినేషన్



7 లో...



## డాక్టర్ ఉగ్ర నామినేషన్‌తో జనసంద్రమైన కనిగిరి



7 లో...



## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మోపిదేవి నామినేషన్ దాఖలు



రేపల్లె, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి ఆర్డిఓ హేలా షారోన్ కు నామినేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపిని ఓడించేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనని తెలిపారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రక్షించబడాలంటే బిజెపి లాంటి మతతత్వ పార్టీ, తనికి వత్తాసుగా నిలుస్తున్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి బలపడితే రాజ్యాంగానే మార్చాలని చూస్తోందని, నిరంకుశ పాలన దీశగా దేశాన్ని బిజెపి తీసుకెళ్తోందని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే ప్రశ్నించే వారిపై కేసులు బనాయించడం, దేశద్రోహం పేరుతో నిర్బంధించడం చేస్తోందని, ప్రశ్నించేవారి గొం తు లు నొక్కుతోందని విమర్శించారు. ఇండియా కూటమిలో భాగంగా 27 రాజకీయ పార్టీలు బిజెపిని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అందుకోసం ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలన్నారు. రేపల్లెలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని మోపి దేవి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, కేసన రామ కోటేశ్వరరావు, మోపిదేవి రఘువర్మ కే వెంకటేశ్వర్లు పాల్గొ న్నారు.

## ఫుట్ బాల్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలు సత్తా చాటిన హెూలీ క్రాస్ విద్యార్థులు



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామంలో ఉన్న హెూలీ క్రాస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఏప్రిల్ 16 నుండి 18 వరకు జరిగిన ఇండియన్ 7 ఏ సైడ్ ఫుట్ బాల్ ఫెడరే షన్ షాహిద్ భగత్ సింగ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ మధ్యప్రదేశ్ రాజధాని భూపాల్ మానస సరోవర్ పబ్లిక్ స్కూల్ లో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతాకాన్ని కైవసం చేసుకున్నారు జి యశ్వంత్, ఎస్ డి సుభాని. ఈ సందర్భంగా విద్యార్థులను అభినం దించారు పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయు రాలు డాక్టర్ ఎస్ ఆర్ అమలవతి, రవి, జసింత, జ్యోతి. అనంతరం అమలావతి మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకు ండా క్రీడల్లో కూడా రాణిస్తూ స్కూల్ కి మంచి పేరు చేస్తు న్నారని వారి భవిష్యత్తు బాగుండాలని అలాగే ఎస్ డి సుభాని జూన్ 14 చైనాలో జరిగే ఫుడ్ బాల్ టోర్నమెంట్ కి భారతదేశం జట్టు తరపున అండర్ 14 కు ఎన్ని కయ్యారని తెలిపారు.

## అనగాని నామినేషన్‌కు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుండి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం గమనార్హం. మండలం నుండి సుమారు 10 వేల మంది కార్యకర్తలు అనగాని నామినేషన్కు వెళ్లినట్లు తెలుగు తమ్ముళ్లు చెబుతున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంతో తెలుగు తమ్ముళ్లు మంచి జోష్ వచ్చింది. ఈసారి ఎన్నికలలో అనగాని 50 వేల మెజార్టీతో గెలుపొందటం ఖాయం అంటూ జై అనగాని జై జై అనగాని నినాదాలతో కార్యకర్తలు హెూరెత్తించారు.

# పసుపు దండు కదిలింది.. నిజాంపట్నం పులకరించింది

- రేపల్లె టీడీపీ అభ్యర్థిఅనగాని సత్యప్రసాద్ నామినేషన్ కు నిజాంపట్నంలో ఉప్పొంగిన జనసంద్రం
- మండుటెండను సైతం లెక్కచేయకుండా వేలాదిగా తరలి వెళ్లి ఆశీర్వదించిన ప్రజలు
- భారీ ర్యాలీలో కదం తొక్కిన టీడీపీ, జనసేన, బీజేపీ ,శ్రేణులు





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జడ్పీటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, నిజాంపట్నం టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మడిరామకృష్ణ, ఆధ్వర్యంలో నిజాంపట్నం మండలం టిడిపి నాయకుల కార్యకర్తలతో పసుపు పచ్చగా మారింది. మండలంలోఏ వీధి చూసిన పసుపు మయంగా మారాయి పసుపు దండు కదిలికతో నిజాంపట్నం పులకరించినట్లు ప్రజాభిమానం వెల్లువెత్తింది. ఎండలు కాస్తున్నా లెక్క చేయకుండా రేపల్లె నియోజకవర్గం ఉమ్మడి పార్టీల టిడిపి పార్టీ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ నామినేషన్ బుధవారం రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా నిజాంపట్నంలోని పార్టీ కార్యాలయం నుండి తొమ్మిది గంటలకు బయలుదేరిన పసుపు దండు అనగానీకోసం జనవాహిని అశేషంగా తరలి వెళ్లారు. వైసిపి ప్రభుత్వంపై దండయాత్రకు మేము సిద్ధం అనేలా... అన్ని వర్గాల ప్రజలు నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా కదలి వెళ్లారు. మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశీస్సులతో రేపల్లెకు భారీ ర్యాలీతో వెళ్లారు. మండలంలోని పల్లపట్ల గ్రామం నుండి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్ ఆధ్వర్యంలో పల్లపట్ల అంత పసుపు మయంతో భారీ ర్యాలీతో రేపల్లెకు తరలి వెళ్లారు. అడవులు దీవి ,దిండి ,కొత్తపాలెం, బాబాజీ పాలెం, ప్రత్యేకంగా ఆముదాలపల్లి పంచాయితీ నుండి జడ్పీటిసి నర్రా సుబ్బయ్య, టిడిపి నాయకుడు మరక ముసలయ్య, ఆధ్వర్యంలో వందలాది మది కార్యకర్తలు అభిమానులు ర్యాలీగా తరలి వెళ్లారు. ప్రజ్ఞం, కల్లిపాలెం, కోన పాలెం, కూచినపూడి, అడవుల దీవి, గురునాథ్ నగర్ ,ఆర్ఎస్పేట, మండలంలోని 15 పంచాయితీలలో అన్ని వర్గాల ప్రజలు సత్యప్రసాద్ నామినేషన్ కు తరలి వెళ్లారు. నిజాంపట్నం, రేపల్లె, రోడ్లన్నీ పసుపుమయంతో రేపల్లె నియోజకవర్గం లో టిడిపి ఎమ్మెల్యేగామూడవసారి హ్యాట్రిక్ కొడుతున్న సత్యప్రసాద్ జిందాబాద్ అంటూ యువత నినాదాలతో ర్యాలీ సాగింది. ర్యాలీగా రేపల్లి వెళ్లిన ఉమ్మడి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు భోజనం వసతి నాయకులు ఏర్పాటు చేశారు. ర్యాలీలో వందలకు పైగా ద్విచక్ర వాహనాలు ,ఆటోలు ,కార్లతో, ర్యాలీగా వెళ్లి తన తమ అభిమానాన్ని మండల ప్రజలు చాటుకున్నారు. ఇది విజయోత్సవ ర్యాలీన లేక నామినేషన్ ర్యాలీనా అంటూ పలువురు ఆశ్చర్యాం వ్యక్తం చేశారు. అసలు ఇంతకాలం టిడిపి పై ఇంత అభిమానం ఏమైంది ఒక్కసారిగా సునామి, ఉప్పెన లాగా అభిమానం ఉప్పొంగి ఇలా రహదారిపై వచ్చింది అంటూ ప్రజల్లో ఆశ్చర్యానికి గురిచేసింది. బుధవారం రోజు జరిగిన కార్యక్రమం చూస్తుంటే అనగాని గెలుపు తిరగరాయటం తథ్యం అంటూ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబో యిన వెంకట యాదవ్, నిజాంపట్నం టిడిపి పార్టీ సీని యర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ, కేసన వాసు, మరకా ముసలయ్య, టిడిపి, జనసేన ,బిజెపి, నాయ కులు, నాయుడు గోపి, కార్యకర్తలు ,అభిమానులు ,శ్రేయోభిలా షులు, మహిళలు కూడా పాల్గొనడం విశేషం.

## అనగాని సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న అవ్వరు బ్రదర్స్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మశాలి వర్గానికి చెందిన అవ్వరు మురళి, అవ్వరు రామారావు, అందే సాంబశివరావు పదిమంది కార్యకర్తలు బుధవారం రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు ఆధ్వర్యంలో రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే అనగాని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, కందులు వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, విన్నకోటి రామారావు, ఓరుగంటూ శివ నాగేంద్రం, పెనుమర్తి రత్తయ్య, ఆకురాతి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరికూటీ అశోక్ బాబు నామినేషన్ కి తరలి రండి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు మేకతోటి ఏలియా సమావేశంలో పిలుపునిస్తూ రేపు ఉదయం 10 గంటలకు వేమూరు ఎంఆర్ఓ ఆఫీస్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వరికూటీ అశోక్ బాబు నామినేషన్ వేయనున్నారని కొల్లూరు గాంధీ నగర్ నుంచి వేమూరు ర్యాలీగా తరలి వెళ్లి నామినేషన్ వెయ్యనున్నారని ఈ ర్యాలీలో కొల్లూరు మండలంలోని అత్యధిక ఎస్సీలందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అమ్మిరి శెట్టి శ్రీధర్ సర్పంచ్ సురపనేని.వెంకటేశ్వరరావు వైఎస్ఆర్సిపి నాయకులు కనపర్తి మోహన్రావు మాతంగి రత్నకుమార్ చిమట సురేశ్, వరరాజు బాబు మేకతోటి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల విభాగంలో ఒక్కరోజు అంతర్జాతీయ సదస్సు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం మరియు ఆంగ్ల భాష దినోత్సవ సందర్భంగా రీడ్ యువర్ వే ఎంబ్రేసింగ్ ఎ లైఫ్లాంగ్ లెర్నింగ్ అనే అంశంపై మంగళవారం, ఒక రోజు అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు కు అంతర్జాతీయ స్పీకర్ గా డా.జస్టిన్ జేమ్స్, యూనివర్సిటీ అఫ్ టెక్నాలజీ, ఒమన్ చే నిర్వహిం చబడింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన ప్రిన్సిపాల్ డా. షేక్ నజీర్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల న వచ్చే ప్రయోజనాలు వాటి ప్రాముఖ్యతను వివరి ంచడం జరిగింది. ఈ సధ స్సును ఎంతో దిగ్విజ యంగా ఆంగ్ల బాషా విభా గాధిపతి, కన్వీనర్ డా. పి. వి. యన్. మల్లేశ్వ రరావు, కో-కన్వీనర్ డా. షేక్ షబ్రీన్ సుల్తాన, ఫ్యాక్టరీ కో-ఆర్డినేటర్ డా. కే. వెంకటలక్ష్మి నిర్వహించడం జరిగింది.

## సిగరెట్ పీకతో అగ్ని ప్రమాదం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం పటేల్ నగర్ మూడో లైన్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగల పాత భవనం ప్రాంగణంలో అగ్ని ప్రమాదం సంభవించింది దారిని పోయేవారు సిగరెట్ తాగి వేసి ఉండొచ్చని పక్కింటి వారు సమాచారం ఇచ్చారు తరచూ ఈ ప్రాంతంలో మందు తాగటం సిగరెట్లు తాగటం చేస్తుంటారని అన్నారు. బాగా పాడుబడిపోయిన భవనం ఓనర్లు విదేశాల్లో ఉంటారని, వారానికి ఒకసారి వారి బంధువులు వచ్చి వెళ్తంటారని అంతగా పట్టించుకునే వారు లేక ఈ రకంగా తయారయిందని తెలిపా రు. పక్కింటి వారు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఎల్ ఎఫ్ వసంతరావు, డి ఓ పి వీరయ్య, ఫైర్ మాన్ నాగయ్య, హెూంగార్డు వలి, హెూ ంగార్డు భరత్ రెడ్డి విధులు నిర్వహించారు.



## వర్మ గెలుపే లక్ష్యంగా పనిచేస్తా: డాక్టర్ సుగణ్యరావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: టీడీపీ,జనసేన, బీజేపీ, బాపట్ల నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు తెలుగు దేశం పార్టీలో చేరారు డాక్టర్ సుగణ్యరావు అయనతో పాటు డి.ఎమ్ పల్లికి చెందిన పల్లె కొండ బాబూరావుతో పాటు ఈతేరుకి చెందిన బత్తుల సుబ్బారావు, కట్టా రాధాకృష్ణ,గేరా అర్జున్, కట్టా అబ్రహాం, బత్తుల నాగేశ్వరరావు,కట్టాయేసేబు తదితరులు బుధవారం బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి సుమారు నూటయాభై మంది మద్దతు దారులతో వచ్చి టీడీపీ పార్టీలో చేరారు. వేగేశన నరేంద్ర వర్మ రాజు డాక్టర్ సుగణ్యరావుతో పలువురిని టీడీపి కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు తన గెలుపుకి ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు.

# ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ టీడీపీ - జనసేన - బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఎన్నికల ప్రచారం లో భాగంగా కురిచేడు మండలం, పొట్లపాడు మరియు అలవలపాడు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడమే నా మొదటి ప్రాధాన్యత. నేను మీ ఆడబిడ్డను మీ ఇంటి బిడ్డను మీ గొట్టిపాటి ఆడబిడ్డను అంటే మీ సోదరిని మీ ఇంటికి వచ్చాను మీ సమస్యలు తీరుస్తాను నేను దర్శిలోనే ఉంటాను. ఆదరించండి అభిమానించండి నన్ను పెద్దలు, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కురిచేడు మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు మహిళలు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.





# రాష్ట్రంలో కూటమిదే అధికారం

**మొదటి పేజీ తరువాయి**

చంద్రబాబు సీఎం కావడం అవశ్యం అన్నారు.

**ఇంటింటా ప్రచారం**

ఎమ్మెల్యే ఏలూరికి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ హారతులు ఇస్తూ వీర తిలకందిద్దారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలిపారు. ఐదేళ్లలో నష్టపోయిన విధానాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. రానున్న ప్రజా కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాల ద్వారా జరగనున్న లబ్ధిని ప్రజలకు తెలియజేశారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే ఏలూరికి అనూహ్య స్పందన లభించింది. యనమదల, అనంతవరం, సురవరపల్లిలో ఎమ్మెల్యే వెంట ప్రజలు కదం తొక్కారు.దశాబ్దాల పాటు సాహితీ సేవ అందించి ప్రకాశంజిల్లా సాహిత్య రంగానికి ఎనలేని కీర్తిని తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, అద్దంకి సృజన సాహితీ సంస్థ అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్తు, ముస్లిం రచయితల సంఘ అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, ఆంధ్ర సారస్వత పరిషత్ జిల్లా శాఖ అధ్యక్షుడు డా. మూడమంచు వెంకటేశ్వర్లు, అమృత వర్షిని సాహితీ సమితి అధ్యక్షులు కె.ఎస్.వి ప్రసాద్, ఆనందమయి సాహితీ సంస్థ కార్యదర్శి అన్ను విజయ కుమారి, ఎర్రన్న



సాహిత్య పరిషత్ అధ్యక్షులు మైనంపాటి సాయికుమార్, ప్రకాశంజిల్లా రచయితల సంఘం సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్, గంగిశెట్టి నరసింహారావు, సాహితీ విశ్లేషకులు ఓరుగంటి ప్రసాద్, శ్రీవారి సేవకులు పొత్తూరు బదరి, అడ్వకేట్ రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిలకు అడ్డగా పోతురాజుపాలెం పరిసర ప్రాంతం



## నిత్యం తాగుబోతులు హల్‌చల్, ప్రజలు భయాందోళన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆకతాయిలకు అడ్డగా నగరంలోని బాలాజీ నగర్, పోతురాజుపాలెం పరిసర ప్రాంతం మారింది. అగ్రహారం రైల్వేగేట్ ప్రాంతంలో కొత్తగా నిర్మిస్తున్నా పిబ్లిక్ పార్క్, బి.సి ఎంప్లాయిస్ ఖాళీ ప్లాట్స్ పరిసర ప్రాంతంలో నిత్యం మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు. రాత్రి 7 గంటల నుండి తెల్లవారు జామున 4 గంటల వరకు గుర్తు తెలియని వ్యక్తులు మోటర్ బైక్స్‌పై సంచరించుచూ మత్తు పదార్ధాలు సేవించి మా ప్రాంత ప్రజలను భయబ్రాంతులకు గురిచేయుచున్నారు. వారిని పలు మార్లు స్థానిక ప్రజలు హెచ్చరించినా వారిపై దాడి చేసి బెదిరించి వెళుతున్నారని భయాందోళన చెవెళుతున్నారన్నారు. ఈ విషయాన్ని 16 వార్డ్ కార్పొరేటర్ దృష్టికి ఒంగోలు టు టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నారు. మందుబాబుల ఆగడాలను అడ్డుకట్ట వేసి, మాకు వారిపై చర్యలు తీసుకొలేదని పోతురాజుపాలెం, అగ్రహారం రైల్వేగేట్ ప్రాంతంలోని ప్రజలు వాపోతున్నారు.

# ప్రజాసేవకే గొట్టిపాటి కుటుంబం అంకితం

## పేదల సంక్షేమం తెలుగుదేశంపార్టీతోనే గొట్టిపాటి భరత్

ముండ్లమూరుమేజర్ న్యూస్.ప్రజాసేవకే గొట్టిపాటి కుటుంబం అంకితమై పనిచేస్తుందని, ప్రజాసేవ చేయడానికి మా అక్క గొట్టిపాటి లక్ష్మి దర్శి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయటం జరిగిందని, బీసీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే జరుగుతుందని గొట్టిపాటి భరత్ అన్నారు. మండలంలోని పూరిమెట్ల, ఈదర, భీమవరం బొప్పూడి వారి పాలెం గ్రామాల్లో బుధవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు వృద్ధులు యువకులు ఓటర్లు బిసి నాయకులు కార్యకర్తలను అభిమానులను కలిసి రాబోవు ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా మా గుంట శ్రీనివాస్ రెడ్డిని, దర్శి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా మా అక్క గొట్టిపాటి లక్ష్మికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థిస్తూ కోరారు. గొట్టిపాటి లక్ష్మి నామినేషన్ సందర్భంగా ప్రమాదానికి గురైై గాయపడిన పిమ్మా శ్రీను పాడే వెంకట్రావులను గొట్టిపాటి భరత్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రావు ఎంపీటీసీ నాగమల్లి అంకారావు తెలుగు యువత అధ్యక్షులు ఎన్ వెంకటరమణ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హనుమారెడ్డి జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటితరం ప్రకాశం జిల్లా సాహిత్యానికి చిరునామాగా నిలిచిన ప్రముఖ కవి, రచయిత బి. హనుమారెడ్డి అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. భీమనాథం హనుమారెడ్డి 83వ జయంతి వేడుకలను రాజాపానగల్ రోడ్డులోని ప్రకాశంజిల్లా రచయితల సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ వృత్తిరీత్యా అడ్వకేట్ అయినా ప్రవృత్తి రీత్యా కవిగా, రచయితగా ప్రకాశజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడిగా మూడు

# నేడు నామినేషన్‌కు కార్యకర్తలు తరలిరావాలి

## ఒంగోలు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు ఒంగోలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఈదా సుధాకర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మీడియా ద్వారా ఈదా సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 9:30 గంటలకు లాయర్ పేట సాయిబాబా గుడి వద్ద నుంచి ర్యాలీ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. నాయకులు, అభిమానులు, ప్రజలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఈదా సుధార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వుద్దండి మల్లికార్జునరావు, ఉంగరాల శ్రీను, గోరంట్ల కోటేశ్వరరావు, సౌమ్య, టాఫీతారు, తదితరులు పాల్గొన్నారు.



## 20కుటుంబాలు టీడీపీలో చేరిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ నివాసంలో వారి సమక్షంలో వైసీపీ నుండి మద్దిపాడు మండల మాజీ ఎంపీపీ అప్పల కుమార్ స్వామి, పెద్ద కొత్తపల్లి గ్రామం నుండి వైసీపీ పంచాయతీ రాజ్ నర్రా సురేష్, వార్డ్ నెంబర్లు చందులురి ఆంజనేయులు, కర్ణ హరిబాబు, 20 కుటుంబాలు, బూరెపల్లి గ్రామం నుండి బీసీ సెక్రటరీ కురిచేటి శ్రీనివాసరావు, కురిచేటి బ్రహ్మయ్య, శ్రీను, శ్రీకాంత్, రాము, యలమంద టీడీపీలోకి చేరారు. వారికి టిడిపి కండువా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల పార్టీ అధ్యక్షులు మండల జయంత్ బాబు, కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లూరి రామచంద్రయ్య, బూరెపల్లి గ్రామ అధ్యక్షులు కమ్మలపాటి సుబ్బారావు, నల్లూరి సంజీవరావు, నల్లూరి వెంకటరావు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగడాల పెద్ద రంగస్వామి నామినేషన్ దాఖలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 112 - గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి నాగజ్యోతి ఆఫీస్ నందు బుధవారం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి గా పగడాల పెద్ద రంగా స్వామి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఆయన వెంట ఆవులయ్య, నాగేశ్వరరావు, నాగరాజు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముత్తుముల 2వ సెట్ నామినేషన్ దాఖలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 112 గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు బుధవారం టీడీపీ అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డి రెండవ సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాగుంట రాఘవరెడ్డి, బెల్లంకొండ సాయిబాబు మొదలగువారు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి గెలుపు కై షేక్ కరిముల్లా విస్తృత ప్రచారం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ను గెలిపించాలని బాపట్ల పట్టణంలో ని 30,31 వార్డులలో షేక్ కరీముల్లా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు లో వున్న ప్రజలకు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని , గడప గడపకు తిరిగి వార్డు ప్రజలను మీ అమూల్యమైన ఓటును ఓటమి అభ్యర్థికి వేయాలని కోరారు. ఈ రాక్షస పాలన నుండి మనం బయట పడాలంటే , కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ను బాపట్ల నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జనసేన పార్టీ కార్యకర్త షేక్ కరీముల్లా వార్డు ప్రజలను కోరారు. ఓటర్లకు చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు.

# వాలంటరీ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు: ఆనందబాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా అమలులో నున్న వాలంటరీ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని రాష్ట్ర మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ ఉమ్మడి వేమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు అన్నారు.బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ గురించి,తెలుగుదేశం పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఈ ప్రచారాన్ని సోదరి,సోదరులైన వాలంటీర్లు నమ్మవద్దని ఆనందబాబు సూచించారు.అధికారంలోనికి వచ్చిన వెంటనే వ్యవస్థను ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వాలంటీర్ల మీద ఒత్తిడి తీసుకువచ్చి రాజీనామాలు చేయాలని ఇబ్బందులు గురిచేస్తున్నాడన్నారు. దయచేసి వాలంటీర్లు ఒకసారి ఆలోచన చేయండి,మీ విద్యకు తగ్గ విధంగా మిమ్మల్ని కొనసాగిస్తామని, అలాగే మీ గౌరవ వేతనం రూ 10 వేల రూపాయలకు పెంచుతామన్నారు.ఎవరో ఏదో చెప్పారని,ఆఒత్తిడికి గురై రాజీనామాలు చేయొద్దని,వాళ్ళు ఇచ్చే,



కరపత్రాలు పట్టుకుని ఇంటింటికి తిరిగి ప్రచారం చేయవద్దని ఆనందబాబు హితవు పలికారు.రాజీనామా చేసిన వారు కూడా మరోసారి ఆలోచించండి,మీ రాజీనా ఓమాలు వెనక్కి తీసుకోండి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎట్టి పరిస్థితులలో వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని,మీ ఉద్యోగాలకు భరోసా ఇస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన పిమ్మట వాలంటరీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా పటిష్టపరుస్తామన్నారు.ఒక్కొక్కరికి రూ 10వేలు ఇస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించిన దగ్గర నుండి వాలంటీర్ల పై రాజీనామాలు చేయమని ఒత్తిడి పెరిగిందని ఆనంద్ బాబు ఈ సందర్భంగా తెలిపారు.నియోజకవర్గంలో వాలంటీర్లను మంత్రి డాక్టర్ మెరుగ నాగార్జున పెట్టారని,వాలంటీర్లను పెట్టిన వ్యక్తి మరో ప్రాంతానికి వలస వెళ్లిపోయాడని ఆనందబాబు ఏద్దేవా చేశారు. ఇప్పుడు ఇక్కడికి వచ్చిన అశోక బాబు కూడా ఎలక్షన్ అయిన వెంటనే తిరుగుటపాలో ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికే వెళతారని ఆనందబాబు అన్నారు.వాలంటీర్లు రాజీనామాలు చేసి ఇంటింటికి ప్రచారాలు చేస్తే తర్వాత వారే ఇబ్బంది పడతారని ఆనందబాబు పేర్కొన్నారు. వేమూరు నియోజకవర్గం అంటేనే కక్షలకు కార్పన్యాలకు దూరంగా ఉండే నియోజకవర్గమని అటువంటి ప్రాంతంలో కులాల మధ్య కుంపట్లు పెడుతున్న వ్యక్తులను ప్రజలు గ్రహిస్తున్నారని ఆనందబాబు ఈ సందర్భంగా సూచించారు.ప్రజలు అటువంటి వ్యక్తులను గ్రహించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా,మండల బీసీ సెల్ నాయకులు శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రనరసింహారెడ్డి నామినేషన్‌కు తరలిన ఎన్డీఏ నాయకులు

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం కనిగిరిలో జరిగిన టిడిపి మిత్రపక్షాల ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలం నుండి మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తులరమణ య్య(వెంకీ) పలువురు నాయకుల అధ్వర్యంలో భారీసంఖ్యలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివెళ్లారు. ఈసందర్భంగా మండల కేంద్రమైన సీఎస్ పురం పట్టణం వందలాది వాహనాల్లో ర్యాలీ నిర్వహించి తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ఎన్నికల్లో సునామీ ప్రభంజనం



సృష్టించి భారీమెజారిటీ సాధిస్తుందని కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి భారీమెజారిటీ సాధించి రికార్డు సృష్టిస్తారని అందుకు నిదర్శనం భారీగా తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులు అని తెలిపి కనిగిరి తరలివెళ్లారు.

## నామినేషన్‌కు తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మిత్రమండలి సారధ్యంలో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. బుధవారం కనిగిరిలో టిడిపి కార్యాలయం నుంచి జరుగు భారీ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొనేందుకు తూర్పుకోడిగుడ్లపాడు గ్రామంలో జెండా ఊపి ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ సభ్యులు చెనికల పెదమాల కొండయ్య, చెనికల మాల కొండయ్య (పెద్దాయన) మిరియం సుబ్బరాయుడు బ్రదర్స్, దారపనేని రాజేంద్ర ప్రసాద్, చెనికల మల్లికార్జున, దారపనేని దేవరింటి కృష్ణ, నూతంగి నారాయణ బ్రదర్స్, నూతంగి లక్ష్మీనారాయణ, నూతంగి సూర్యనారాయణ, నూతంగి నరసింహారావు,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ దేవరకొండ చెన్నకేశవులు,



మాజీ ఉప సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి బాల నాగయ్య, బొడ్డు వెంకటేశ్వర రావు, గడుపుటీ వెంకటేశ్వరరావు, మానం మల్లికార్జున రావు, బొడ్డు సుధాకర్ బ్రదర్స్, మానం రంజిత్ కుమార్, ఇర్ల రాజా, రమేష్, వెంగళరావు, వెంకటేష్, శ్రీను, బండారు వెంగయ్య, ఇర్ల జంగమయ్య, చెరయ్య, తాళ్లూరి బ్రదర్స్, తాతపూడి బ్రదర్స్, టిడిపి శ్రేణులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ భారీ సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

## టీడీపీ కార్యాలయం ప్రారంభం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగులుప్పలపాడు గ్రామంలో మండల కేంద్రంలో మండల టీడీపీ కార్యాలయంను ప్రారంభించి అనంతరం వైసీపీ నుండి సంతనూతలపాడు నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలోకి చేరిన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరెళ్ల శేషయ్య, వారి కుమారుడు మరెళ్ల కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోనాకలపల్లి పున్నారావు, 100 కుటుంబాలు, ఓమ్మేవరం గ్రామం నుండి కొమ్మాలపాటి రాముడు, శ్రీరామ్ మూర్తి, వెంకటేశ్వర్లు, 10 కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి గుమ్మడి సాయి బాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, మండల మాజీ జడ్పీటీసీ షేక్ ఖజావలి,



యూనిట్ ఇంచార్జి ఆళ్ళ నాగార్జున, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకట్రావు, ఝాన్సీ, చుండూరి నాగేశ్వరావు, మండల బీజేపీ అధ్యక్షులు సురేష్, కొమ్మాలపాటి సురేష్, హరినాథ్, చలపతి, కనగాల శ్రీనివాసరావు, జాన్సన్, సెల్వం, జనసేన ఉపాధ్యక్షులు ధనుష్, సాయి చరణ్, సర్పంచ్ బాలకోటయ్య, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరం మండలంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నగరం, మేజర్‌న్యూస్ : రేపల్లె సబ్ స్టేషన్ 132కెవి మరమ్మత్తుల నిమిత్తం రేపు అనగా గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నగరం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెరుకుపల్లి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్. విజయశ్రీనివాస్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణమండపం లో జరిగిన మాజీ సైనికుడు తాడివాక.రుక్మదరరావు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలలో బాపట్ల మాజీ సైనికులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు కృష్ణారావు, వల్లూరి భావన్నారాయణ, శ్రీనివాస రెడ్డి, బక్కా రామకృష్ణా రెడ్డి, బశివిరెడ్డి, పసుపులేటి ప్రసాద్, కే ఆంజనేయులు, డి వెంకటేశ్వర్లు, మర్రి వీరాస్వామి, వెంకట కృష్ణా రెడ్డి, వూడ నాగరాజు, పీట సారథి, పోతురాజు రెడ్డి, కోకి ధర్మా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన ఈపూరు వైసీపీ నేతలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని ఈపూరు గ్రామానికి చెందిన వైసీపీ నేతలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు,మాజీ మంత్రి టిడిపి నియోజకవర్గ అభ్యర్థి నక్క ఆనంద్ బాబు సమక్షంలో ఎద్దు పరమయ్య,కనపర్తి సుధాకర్,సురేష్వేంపాటి వెంకట్రావు, గాలిచంటి,కంభండేవిడ్, తూమాటి ముత్యం, నాగేశ్వర రావు, బడుగు సత్యానందం,కనపర్తి నాగేశ్వర రావు,లు తెలుగు దేశం పార్టీలో చేరారు. నక్కా ఆనంద బాబు వారికి పార్టీ కండవాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వాని ంచారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మైనేని మురళీకృష్ణ, జనసేన పార్టీ నాయకులు ఊసా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అశోక్ బాబు నామినేషన్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ అభ్యర్థిగా వరికూటి అశోక్ బాబు గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు.పార్టీ శ్రేణులతో కలసి భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేసేందుకు పార్టీ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఉదయం చిలుమూరులోని రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కొల్లూరు గాంధీనగర్ నుంచి పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంటారు.వేమూరు రైల్వే గేట్ నుంచి పార్టీ శ్రేణులతో కలిసి ఆర్ వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేస్తారు.ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులను అధిక సంఖ్యలో సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.గత 22వ తేదీ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన అశోక్ బాబు ఈ పర్యాయం మరో సెట్ నామినేషన్ తో పాటు బి ఫామ్ కూడా అందజేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ వేమూరు మండల కన్వీనర్ బొల్లి ముంత ఏడుకొండలు తెలియజేశారు.

## నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుబ్బారావు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: వేమూరు అసెంబ్లీ నియోజకవర్గం కు సంబంధించి బుధవారం 8 నామినేషన్ వచ్చినట్లు ఎన్నికల అధికారి వసంత రాయుడు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బూరగ సుబ్బారావు, నామినేషన్ దాఖలు చేయగా జై భీమ్ పార్టీ నుంచి ఒక నామినేషన్,బీఎస్పీ నుంచి ఒక నామినేషన్ రాగా, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నక్కా ఆనంద్ బాబు తరపున మూడు నామినేషన్లు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరకూటి అశోక్ బాబు తరపున రెండు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూరగ సుబ్బారావు అనుచరులతో కలిసి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ తో పాటు మహిళల ఆర్థిక బలోపేతానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అభ్యర్థి బూరుగ సుబ్బారావు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజనహామీలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలంటే కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావాలన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు టీ కృష్ణమోహన్, యార్లగడ్డ గోపి,నిజాం పట్నం ఏడుకొండలు తదితరులున్నారు.

## ఉగ్ర నామినేషన్‌కు తరలి వెళ్లిన టీడీపీ నేతలు



వెలిగండ్ల, మేజర్న్యూస్: గురువారం కనిగిరిలో తెలుగు దేశం అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నామినేషన్‌కి వెలిగండ్ల మండలం నుంచి అన్ని పంచాయతీల్లో భారీగా తరలి వెళ్లారు. ప్రతి పంచాయతీ నుంచి డబ్బు మందు లేకుండా స్వచ్ఛందంగా భారీగా తరలి వెళ్లారు. సుమారు ఎనిమిది వేల నుంచి పదివేల వరకు ఈ మండలం నుంచి తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివెళ్లి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టిడిపి అధ్యక్షులు ముత్తురెడ్డి వెంకట్ రెడ్డి, తెలుగు రైతు అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ టిడిపి అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. వెలిగండ్ల పంచాయతీ నుండి కస్టర్ ఇన్చార్జి వెంకటేశ్వర్లు, సాల్మన్ రాజ్, మౌలాలి, రంగస్వామి, చిట్టి నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు వెళ్లారు.

# మోడీకి తొత్తులుగా మారిన చంద్రబాబుకు జగన్ పార్టీలకు బుద్ధి చెప్పండి

రేపల్లె మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రయోజనాలను మోడీ వద్ద తాకట్టుపెట్టి మోడీకి మోకరిల్లిన టిడిపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఏపీ సి సి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుపునిచ్చారు. షర్మిల చేపట్టిన న్యాయ యాత్ర బుదవారం రేపల్లెకి చేరుకుంది. పట్టణంలో బస్టాండ్ సెంటర్లో జరిగిన రోడ్‌షోల్లో ఆమె మాట్లాడుతు రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రేపల్లె ప్రజలకు ఇచ్చిన పలు హామీలను నెరవేర్చడలో విఫలమయ్యారని గుర్తు చేశారు. కృష్ణా నదిపై రెండు చెక్ డ్యామ్ ల నిర్మాణం, ఫిషింగ్ హార్బర్, ఆక్వా పార్క్ నిర్మాణాలు, వంద పడకల ప్రభుత్వ వైద్యశాల నిర్మిస్తామని, ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోనికి నెట్టి ప్రత్యేక హోదా తీసుకురాటంలో విఫలమయ్యారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదా కోసం పోరాడిన జగన్ సీఎం అయిన తర్వాత ఒక్కసారైనా ప్రత్యేక హోదా గురించి పోరాడారా అని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సాక్షిగా వైయస్సార్ సతీమణి విజయమ్మను తిట్టిన బొత్స సత్యనారాయణను



ఈరోజు జగన్మోహన్ రెడ్డికి తండ్రి సమానులు అనటం సిగ్గుచేటు అన్నారు. జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్లో రాజశేఖర్ రెడ్డిని అనుసరించే నాయకులే లేరన్నారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని తిట్టిన ప్రతి ఒక్క నాయకులకు జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని విమర్శించారు. జగన్ కోసం పాదయాత్రలు చేసిన వారిని గుర్తించకపోవడం శోచనీయమన్నారు. ఆయన కోసం పనిచేసి గొడ్డలి వేటుకు బలైన వారు గుర్తు లేరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి మద్యం ప్రధాన ఆదాయం వనరుగా వ్యాపార కార్యక్రమాలు ప్రారంభించారని ఆరోపించారు.కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాం అన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని మతం పేరుతో చిచ్చు పెట్టాలి చలి కాచుకోవాలి ఇదే బీజేపీ మంత్రమన్నారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే రూ.2 లక్షలు రైతు రుణాలు మాఫీ చేస్తాం. మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల సహాయం అందజేస్తాం. పేద కుటుంబానికి 5 లక్షలతో పక్కా ఇల్లు నిర్మిస్తాం. రాష్ట్రానికి 10 ఏళ్లు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని తెలిపారు. 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం మొదటి సంతకం ఉద్యోగాల భర్తీ మీద ఉంటుంది అని షర్మిల ప్రజలకు హామీనిచ్చారు. బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జెడి శీలం, రేపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకురాలు డి రమాదేవి సిపిఎం సిపిఐ జిల్లా కార్యదర్శులు గంగయ్య, సింగరకొండ, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ సిపిఐ పార్టీ నాయకులు నాగాంజనేయులు, బాలాజీ, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు కేసన రామకోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఆలూరి నారాయణ కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

బాపట్ల, మేజర్న్యూస్: ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన పరిమళ సింగ్, కాజన్ సింగ్ లను ఏప్రిల్ 24 న బుధవారం బాపట్ల జిల్లాను సందర్శించారు. బాపట్లకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ భాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ లు చీరాలలోని ఐటిసి గెస్ట్ హౌస్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, ముందస్తు సిద్ధపాటు, ప్రణాళికలపై ఎన్నికల పరిశీలకులతో జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీలు చర్చించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లాలో తీసుకుంటున్న చర్యలపై పరిశీలకులకు నివేదికలు అందించారు.





పోలింగ్ స్టేషన్ ల వద్ద కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, భద్రతాపరమైన ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీలతో ఎన్నికల పరిశీలకులు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తీరుపై చర్చించారు.

## టీడీపీలో చేరిన 15 కుటుంబాలు



బల్లికురవ, మేజర్న్యూస్: మండలంలోని ముక్తేశ్వరం పంచాయతీ రామాంజనేయ పురం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో బుధవారం వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు. కుంచాల వెంకటరావు, కుంచాల దాసు, కుంచాల శ్రీనివాసరావు, కుంచాల రవి, కుంచాల అంకమ్మ, ఉప్పుతల సత్తయ్య, గుంజి వెంకటేశ్వర్లు, తమ్మిసెట్టి శ్రీనివాసరావులకు గొట్టిపాటి రవికుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# సమాజ్ వాది పార్టీ బాపట్ల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

బాపట్ల , మేజర్న్యూస్: బాపట్ల అసెంబ్లీ సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా గొర్ల శ్రీనివాసరావు పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయము (మేధ కాలేజీ ప్రాంగణం ) నుండి భారీ ర్యాలీతో మేళ తాళాలతో ఊరేగింపుగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలలో అఖిలేష్ యాదవ్ సారధ్యంలోని సమాజ్ వాది పార్టీ స్థానిక నాయకత్వం పర్యవేక్షణలో అన్ని స్థానాలలో పోటీ చేస్తున్నట్లు తెలియజేశారు. సమాజ్ వాది పార్టీ బాపట్ల అసెంబ్లీ బరిలో వినూత్న ప్రణాళికతో పోటీకి సమాయత్తం అవుతున్నట్లు వెల్లడించారు. బాపట్ల అసెంబ్లీ పరిధిలో గల అన్ని వర్గాల ఉద్యోగార్థులకు అన్ని రకాల ఉద్యోగ పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ ఉచితంగా, వారు ఉద్యోగం పొందే అంతవరకు ఇవ్వటం అనే ప్రధాన ధ్యేయంగా సమాజ్ వాది పార్టీ ప్రణాళిక రచిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్




దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ ప్రముఖ అడ్వకేట్ లంబు సాంబయ్య, రిటైర్డ్ హెడ్మాస్టర్ గొర్ల ఏడుకొండలు, హెచ్ జె బి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ ఇలియాజ్, సమాజ్ వాది పార్టీ నాయకులు కాండ్రు శరత్ కుమార్,మోర్ల చిన వెంకటేశ్వరరావు, గుడిపూడి జయరావు, భోయిన సూరిబాబు, ధూళిపూడి బసవయ్య, రామలింగేశ్వరరావు, జిల్లపోగు నాగరాజు, డాక్టర్ మేకల రాజు, అంజు మాన్ కమిటీ సెక్రటరీ షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు. చివరగా నామినేషన్ కార్యక్రమము జయప్రదం అవ్వటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మేధా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## మరపుగుంట్ల సర్పంచ్ టీడీపీలో చేరిక



వెలిగండ్ల, మేజర్న్యూస్: మండలంలోని మరపుగుంట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ యద్ల రాజేశ్వరి, వారి తండ్రి యద్ల కొండారెడ్డి ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సమక్షంలో ఇవాళ తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కేలం చంద్ర శేఖర్ రెడ్డి, రాచకొండు పెదకాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివేక స్కూల్ ఎస్ ఎస్ సి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత

కొల్లూరు,మేజర్న్యూస్: గ్రామీణ ప్రాంతం మైనా కొల్లూరులో వివేక స్కూలు నెలకొల్పి నాటికి నేటికి నూరు శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని వివేక విద్యా సంస్థ డైరెక్టర్ డాక్టర్ రాయిపాటి వీరనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొల్లూరు లోని వివేక హై స్కూల్ లో 39 మంది విద్యార్థులు పరీక్ష హాజరుకాగా 39 పాసై నూరు శాతం ఫలితాలు సాధించడం గర్వకారమన్నారు. 39 కను 24 మంది విద్యార్థులకు 500 మార్కుల పైన వచ్చి అన్నారు. ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించడం కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభకు వివేక విద్యా సంస్థల డిప్యూటీ డైరెక్టర్ గుప్త వెంకటరత్నం అధ్యక్షత వహించారు. వివేక విద్యా సంస్థల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామరాజు మాట్లాడుతూ ఈ స్కూల్లో 589 మార్కులు సాధించడం కొల్లూరు మండలం ఫస్ట్ కాకుండా స్టేట్ లెవెల్ ర్యాంక్ అని ఆయన అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిం చటం



వలనే ఈస్కూల్లో నూరు శాతం ఫలితాలు సాధించ డం సాధ్యమైందన్నారు. ఇంత మంచి ఫలితాలు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అనంతరం 589 మార్కులుసాధించిన విద్యార్థి అశ్విని స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. అదేవిధం గా 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులందరికీ మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేక విద్య సంస్థల డిప్యూటీ డైరెక్టర్స్ డాక్టర్ రామరాజు, గుత్తా వెంకటరత్నం, స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జన సంద్రమైన కనిగిరి

## - ఉగ్రనరసింహారెడ్డి నామినేషన్‌కు జన నీరాజనం - జనాలతో కిక్కిరిసిన వీధులు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ బుధవారం అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి టీడీపి, జనసేన, బిజేపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ముందుగా కెటియ స్కూల్‌లో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, ఒంగోలు బస్టాండ్‌లో ఉన్న మస్ జీదు, పామూరు బస్టాండ్ సెంటర్‌లో గల చర్చి, శంఖవరం ఆంజనేయస్వామి, కొత్తూరు అభయాంజనేయ స్వామి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. అనంతరం అమరావతి గ్రౌండ్స్‌లో ర్యాలీ కోసం వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులుతో సమావేశం అయ్యారు. ఉగ్రనరసింహారెడ్డి తల్లి ముక్కు రత్తమ్మ ఆశీర్వాదం







తీసుకుని నామినేషన్ ర్యాలీ చేపట్టారు. అమరావతి గ్రౌండ్స్ నుంచి ర్యాలీ ప్రారంభం కాగా ప్రచార రథంపై ఉగ్రనరసింహారెడ్డి శ్రేణులకు అభివాదం చేస్తూ ఉత్తేజ పరుస్తూ కొనసాగారు. అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పామూరు బస్టాండ్ వరకు జనసంద్రమై సాగింది. అడుగడుగునా మహిళలు, శ్రేణులు, అభిమానులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారుపామూరు బస్టాండ్ సెంటర్ కూడలిలో భారీ గజమాల వేసి స్వాగతం పలికారు .పామూరు బస్టాండ్ సెంటర్ లో ఉగ్రనరసింహారెడ్డి తనయ(కుమార్తె) ఊహా శ్రీ ప్రసంగం ఆకట్టుకుంది.తనకు, తన తమ్ముడు అయిన జయ సింహారెడ్డికి చిన్న వయసు నుండే నాన్న అయిన ఉగ్రనరసింహారెడ్డి అందుబాటులో ఉండక కుటుంబానికి దూరంగా ఉన్నారు. బర్త్ డే, అమ్మ, నాన్న పెళ్లిరోజు ఇంటికి రావాలని కోరితే కనిగిరిలో ఐ క్యాంపు ఉంది. నాయకులతో ఉన్నాను. కనిగిరిలో ఉండాల్సి ఉంది అంటూ ఇలా చెప్తూ మాకు దూరమయ్యారు. అయితే ఇక్కడ కనిగిరిలో గత వారం రోజులుగా చేపట్టిన ప్రచారంలో అర్థం అయింది.నాన్న సేవలు మాకన్నా కనిగిరికే ఎక్కువగా అవసరం ఉందని తెలుసుకున్నాను. ఈరోజు వచ్చిన జన ప్రభంజనం చూసి చాలా సంతోషం గా ఉందన్నారు. అక్కడ నుంచి చెప్పుల బజారు మీదుగా బసవయ్య సెంటర్, సుగుణావతమ్మ సెంటర్, వైస్సార్ రోడ్డు మీదుగా ర్యాలీ కొనసాగింది. సుగుణావతమ్మ సెంటర్‌లో భారీ గజమాల వేసి స్వాగతం పలికారు. ర్యాలీ సాగిన వీధుల్లో అభిమానులు మేడ మీద ఎక్కి పూల జల్లు కురిపించారు. ప్రచార రథంపై ఉన్న ఉగ్రనరసింహారెడ్డికి అభిమానులు మేడ మీద వీధుల్లో ఉండి విక్టరీ సింబల్ చూపుతూ అభివాదం చేశారు. అనంతరం ఉగ్రనరసింహారెడ్డి తరపున కుమార్తె ఉహశ్రీ, కుమారుడు జయసింహారెడ్డి తదితరులు నామినేషన్ వేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎమ్.వెంకటరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, వేమూరి రామయ్య, నాయకులు బేరి పుల్లారెడ్డి, వివిఆర్ మనోహరరావు, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ఎమ్ చెంచిరెడ్డి, యడవల్లి శ్రీనివాసులు రెడ్డి, చింతలపూడి తిరుపాలు, కాసుల శ్రీరాములు యాదవ్, బుల్లా బాలబాబు, సంధాని, గుడిపాటి ఖాదర్, అహ్మద్, కరణం అరుణ, వాజిదా, శ్రీలత తదితరులు ఉన్నారు.

# చంద్రబాబుతోనే సామాజిక న్యాయం

## - దర్శి పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుతా : గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: సామజిక న్యాయం చంద్రబాబుతోనే సాధ్యం అని ఎస్‌సి, ఎస్‌టి, బడుగు బలహీన వర్గాలకు, ముస్లిం మైనార్టీ లకు సముచిత స్థానం కల్పించింది టిడిపి నేనని దర్శి ఎన్‌డిఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణాన్ని అభివృద్ధి పట్టణంగా మారుస్తాను. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది మౌలిక సదుపాయాలను కల్పిస్తానుఅని అన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బుధవారం ఉదయం వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేశారు. స్థానిక జూనియర్ కాలేజీ గ్రౌండ్లో వాకింగ్ చేస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళలతో వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. దర్శి చుట్టూ ఉన్న గ్రామాలకు నియోజకవర్గ కేంద్రమైన దర్శి పట్టణానికి సరిపడా అన్ని వసతులు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేద్దాం. 30 రోజులు తర్వాత ఏర్పడే మన ప్రభుత్వంలో మన దర్శి పట్టణాన్ని అభివృద్ధిలో ఉరుకులు తీపిద్దాం. ముఖ్యంగా తాగునీటికి శాశ్వత పరిష్కారం చేసి సాగర్ జలాల ద్వారా ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును విస్తరించి నెదర్లాండ్ స్కీంను అభివృద్ధి చేసి ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేస్తానని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి ఓటరు చైతన్యవంతమైన ఓటర్ రాష్ట్రమంతా ఏకపక్షంగా వైసిపి స్థానిక సంస్థల్లో పోటీ లేకుండా గెలిస్తే దర్శిలో మాత్రం తెలుగుదేశం జెండాను వైసీపీ దాడులకు ఎదురొడ్డి నిలబడ్డారంటే దర్శిలో తెలుగుదేశం ప్రజలు ఎంత చైతన్యవంతులో నాకు అర్థం అవుతుంది.మన నగర పాలక సంస్థ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పెద్దలు సీనియర్ నాయకులు నారపుసెట్టి పాపారావు సహకారంతో దర్శిలో మన ప్రభుత్వం వచ్చాక అన్ని సమస్యలు పరిష్కరించుకుందాం. మీ బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ ఇంటి బిడ్డగా మీ సోదరిగా గొట్టిపాటి వారి ఆడబిడ్డగా మీ దర్శికి వచ్చాను ముఖ్యంగా మహిళలు,ఉద్యోగస్తులు, వ్యాపార వర్గాలు, చిరు వ్యాపారులు, మేధావులు అందరూ ఆదరించి అభిమానించండి. మన కూటమి ప్రభుత్వాన్ని గెలిపించండి దర్శి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందాం మీ ఆకాంక్షలను నేను నెరవేరుస్తా మీకు భరోసానిస్తున్నాఅని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

# జగన్ చెత్త ప్రభుత్వాన్ని గద్దె దింపాలి : గొట్టిపాటి ఝాన్సీ



పంగులూరు, మేజర్ న్యూస్: వైసిపి ప్రభుత్వం చెత్త పాలనలో పేద ప్రజల నడ్డి విరిచిందని , జగన్ చెత్త ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అద్దంకి ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా వారి సతీమణి గొట్టిపాటి ఝాన్సీ బుధవారం జె పంగులూరు మండలం రేణింగవరం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ స్థానికరం నుండి సమస్యలను అడిగి తెలుసుకుంటూ





అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి మే 13న జరగనున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ కు బాపట్ల ఎంపీ అభ్యర్థి టీ కృష్ణ ప్రసాద్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలింపించి ఆగిపోయిన అద్దంకి నియోజకవర్గ అభివృద్ధిని తిరిగి కొనసాగించేలా చూడాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా గొట్టిపాటి ఝాన్సీ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పాలనలో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గొట్టిపాటి ఝాన్సీ పేర్కొన్నారు. నిత్యావసరాల ధరలు పెరిగి కుటుంబ పోషణ ఎలా చేయాలో తెలియక కష్టాల పాలయ్యారని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో మహిళలంతా ఏకమై తెదేపాకు ఓటేసి గెలి పించాలని కోరారు. పన్నులు పెంచేసి ప్రజల నడ్డి విరిచారని, చెత్తపై పన్ను వేసిన ఈ చెత్త ప్రభు త్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటూరి సమక్షంలో టిడిపిలో చేరికలు





కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గుడ్లూరు మండలం చినలాటిరిపి గ్రామం ఎస్సీ కాలనికి చెందిన వార్డు మెంబర్ పూరిమిట్ల నారాయణ ఆధ్వర్యంలో పూరిమిట్ల సుబ్బారావు, మధు, శివ, శ్రీరాములు, రాము,మనోజ్ మనోహర్ కుటుంబాల వారు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి కందుకూరు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా చేస్తామని తెలిపారు. అలాగే లింగసముద్రం పెంట్రాల పంచాయతి చీమలపెంట గ్రామానికి చెందిన మానికొండ బ్రహ్మయ్య చౌదరి వైసీపీ పార్టీలు వీడి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లినేని రమణయ్య, ముత్తులూరి సుధాకర్, గోపి పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### - ఎస్సై కేకే తిరుపతిరావు



పంగులూరు, మేజర్ న్యూస్: : ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిపంగులూరు ఎస్సై కేకే తిరుపతిరావు అన్నారు . బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రానున్న ఎలక్షన్స్ దృష్ట్యా జే.పంగులూరు మండలంలో శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతిభద్రతలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎలక్షన్స్ జరగడనికి మండల ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలి అని అన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన నూతి తిరుపతయ్య(లేటు) పద్మావతి దంపతుల కుమారుని వివాహ సందర్భంగా హాజరై వరుడు భార్గవ్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన వనపర్తి శ్రీశైలం మల్లికార్జునరావు కృష్ణ కుమారి దంపతుల కుమార్తె, వెంకటేశ్వర్లు రమణమ్మ దంపతుల కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు జయరామ్ దేవకీలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. 19వ వార్డుకు చెందిన వికృతి ఆదినారాయణ లక్ష్మీరాజ్యం దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై వధువు సాయికీర్తిని, కాకాని పాలెం కు చెందిన గొట్టిముక్కల కోదండపాణి మస్తానమ్మ దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమం సందర్భంగా హాజరై నూతన వధూవరులు అనిల్ కుమార్ సాయి వైష్ణవి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# వైసిపికి కోవర్ట్‌గా వైఎస్ షర్మిలరెడ్డి



## ఏఐసీసీ లిస్టులో నా పేరు ఉండగా బి ఫారం వేరే వాళ్ళకి ఎలా ఇస్తారు
## నా బి ఫారం నాకు ఇవ్వండి, లేదంటే ఆందోళనకు దిగుతా
## మీడియాతో రాష్ట్ర అధికార ప్రతినిధి కొండపి అభ్యర్థి శ్రీపతి సతీష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి వైసిపికి కోవర్టుగా పని చేస్తుందని రాష్ట్ర అధికార ప్రతినిధి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి శ్రీపతి సతీష్ ధ్వజమెత్తారు. పార్టీలు మారిన వ్యక్తులకు అసెంబ్లీ సీట్లు ఎలా కేటాయిస్తారు. ఏఐసీసీ లిస్టులో నాపేరు ఉండగా బి ఫామ్ వేరే వాళ్ళకి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బుధవారం ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైఎస్ షర్మిలరెడ్డిపై శ్రీపతి సతీష్ ఫైర్ అయ్యారు. గత 46 సంవత్సరాలుగా శ్రీపతి ప్రకాశం కుటుంబం కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ ఉందన్నారు. ఆయన కుమారుడు అయిన నేను ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా, ట్రెజరర్‌గా, యువజన కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షుడిగా, మూడు సార్లు రాష్ట్ర అధికార ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేశామన్నారు. తమ సేవలను గుర్తించి, పలు సర్వేలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తలకు కొండేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిందన్నారు. అయితే తనకు తెలియకుండానే సోమవారం అర్ధరాత్రి సమయంలో షర్మిల పసుమర్తి సుధాకర్ అనే వ్యక్తికి ఎలా బీఫామ్ ఇచ్చారని ప్రశ్నించారు. ఏఐసీసీ లిస్టులో తన పేరు ఉండగా, తనకు కాకుండా వేరే వారికి బీఫామ్ ఎలా ఇస్తారు అన్నారు. పసుమర్తి సుధాకర్ అనే వ్యక్తి వైసీపీ శ్రేణులతో అత్యంత సన్నితంగా ఉంటారన్నారు. ఈపాటికే సుధాకర్ తాను కోట్లు ఖర్చుపెట్టి సీట్ తెచ్చుకున్నానని ప్రచారం చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు ఒంగోలులో ముస్లింలలో ఎంతో ఓటు బ్యాంకు ఉన్న బి ఆర్ గౌస్‌ను తప్పించి, బాలినేని చెప్పిన వ్యక్తికి ఎలా సీటు ఇస్తారని ప్రశ్నించారు. ప్రతి ప్రసంగంలో షర్మిలరాజన్న బిడ్డ అంటూ, వివేకానంద రెడ్డి గొడ్డలి పోటు,తన ఆస్తులు జగన్ దోచాడంటూ ప్రచారం చేస్తున్నారే తప్ప, ఇందిరాగాంధీ పరిపాలన, రాజీవ్ గాంధీ త్యాగాలు, సోనియాగాంధీ ప్రధాని పదవిని ప్రాణంగా వదులుకున్న వైనం, వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలు ముందుకు తీసుకుపోతానని ఎక్కడ చెప్పటంలేదని అన్నారు. పార్టీని కనిపెట్టుకొని ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి షర్మిల కనీస గౌరవం కూడా ఇవ్వటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీ కాదని, కాంగ్రెస్ జాతీయ పార్టీ అని అన్నారు. ఒకే జిల్లాలో ఒక్క మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి సీటు ఇవ్వకుండా, ముగ్గురు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు సీట్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని ఈపాటికే ప్రచారం సాగుతుందన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, మార్కాపురం అభ్యర్థి షేక్ సైదా కానాని కూడా తొలగించడం ఎంత వరకు సబబు అన్నారు. ఈపాటికి డబ్బులు తీసుకొని కాంగ్రెస్ పార్టీ సీట్లు కేటాయిస్తుందని జిల్లాలో ప్రచారం సాగుతుందన్నారు. పిసిసి అధ్యక్షులు వస్తుంటారు పోతుంటారు అని, కానీ పార్టీని కనిపెట్టుకొని పార్టీ కోసం పని చేసేది తామేనన్నారు. ఇతర రాష్ట్రాల ఎన్నికలలో పార్టీ కోసం ప్రచారాల్లో పాల్గొన్నారు. ప్రచారం ఎప్పుడు నుంచి ప్రారంభిస్తే సతీష్ అని కొండా సురేఖ వంటి వారు ఫోన్లు చేస్తున్నారని, వారికి తాను ఏమి సమాధానం చెప్పాలని అన్నారు. గురువారం నామినేషన్‌కి చివరి రోజు అయినందున గురువారం ఉదయానికి నాకు బి ఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీసీసీ కార్యాలయం ఎదుట తాము ఆత్మాహుతికి సిద్ధమన్నారు.

# అట్టహాసంగా ముత్తుముల నామినేషన్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ముందుగా గిద్దలూరు పట్టణంలో నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన భారీ ర్యాలీలో టిడిపి నాయకులు మాగుంట రాఘవరెడ్డి, జనసేన పార్టీ నాయకులు బెల్లంకొండ సాయిబాబు, ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ఏర్పాటు చేసిన రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తరువాత ముత్తుముల అశోక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలే ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకువస్తాయని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని గిద్దలూరు నుంచి పోటీ చేస్తున్న తనకు మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని ముత్తుముల అశోక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపిలోకి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మారెళ్ల వెంకటశేషయ్య





## ఆహ్వానించిన బి.ఎన్.విజయకుమార్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో రోజురోజుకు టీడీపీలోకి చేరికల జోరు పెరుగుతోంది. బుధవారం వివిధ గ్రామాల నుంచి పలువురు నాయకులు వైసీపీ నుంచి టీడీపీలో చేశారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మారెళ్ల వెంకటశేషయ్య, ఆయన కుమారుడు కిరణ్, అనుచరులు బుధవారం నాగులుప్పలపాడులో టీడీపీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పొనకలపల్లి పున్నారావు టీడీపీలో చేరారు. వీరితో పాటు మరో 100 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఇక ఒమ్మెవరం గ్రామం నుంచి సీనియర్ నాయకులు అల్లంనేని శ్రీరాంమూర్తి, పిన్నింటి వెంకటేశ్వరు, మరో పది కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి, ఆపార్టీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్, సీనియర్ నాయకులు గుమ్మడి సాయిబాబు, కాకర్ల లక్ష్మీవరప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు షేక్ ఖాజావలి, ఉన్నం వెంకట్రావు, గూడూరి ఝాన్సీ, మన్నం శ్రీనివాసరావు, బక్క ఏసోబు, గంగవరపు జేమ్స్ పాటిబండ్ల పెద్ద కోటేసు, యేసుపోగు కోటయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి 'ఉగ్ర'ను కలిసిన టిడిపి నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా కనిగిరి టిడిపి కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో కలిశారు. బుధవారం కనిగిరి టిడిపి కార్యాలయం నుంచి వేలాది మంది టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో భారీ ర్యాలీతో నామినేషన్ వేసిన అనంతరం ఉగ్ర నరసింహారెడ్డిని టిడిపి కార్యాలయంలో కలిసి పలు విషయాలు వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), పువ్వాడి రామకృష్ణ, డి.వి.మనోహర్, గోళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నా పేరు ఊహా శ్రీ.. మా నాన్న ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: నాకు అయిదేళ్ల వయస్సు.. నా తమ్ముడు జయసింహారెడ్డికి రెండేళ్లు అప్పటి నుంచే నాన్న మాకు అందుబాటులో ఉండలేదు. నాన్న మా ఇద్దరితో ఉండే దాని కంటే ఎక్కువగా కనిగిరి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్నారు. నాన్న నా బర్త్‌డేకు మీరు తప్పనిసరిగా రావాలి అన్నాను. నాన్న మీ పెళ్లి రోజు కేక్ తెచ్చి పెట్టాము రండి నాన్న అని ఇంటిల్లపాది ఆడిగాము. ఇలా నాన్నను ఎన్నోసార్లు అడిగాను. ప్రతి సారి కనిగిరిలో వున్నానమ్మా... కంటి వైద్య శిబిరం వుంది.. పార్టీ మీటింగ్ వుంది.. నేను కనిగిరిలో ఉండాలి రాలేను అని అన్నారు. ఆ సమయంలో ఎంతో బాధ పడ్డాను... నాన్న రాలేదని అప్పుడు బాధ పడ్డాను. అయితే ఇక్కడ ఈ నాలుగు రోజులుగా ఇక్కడ తిరిగితే తెలిసింది. ఇప్పుడు మాత్రం నాకు ఎంతో గర్వంగా వుంది. మా నాన్న ప్రజల కోసం పని చేస్తున్నారని మా కంటే మా నాన్న అవసరం... ఆసరా ఈ కనిగిరి ప్రజలకి అవసరం అని తెలియజేసింది.



# అట్టహాసంగా అశోక్‌రెడ్డి నామినేషన్





## భారీ ర్యాలీలో రాఘవరెడ్డి, సాయిబాబు
## తెదేపా పథకాలతో అధికారం ఖాయం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరులో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ముందుగా గిద్దలూరు పట్టణంలో నాయకులు కార్యకర్తలు నిర్వహించిన భారీ ర్యాలీలో టిడిపి నాయకులు మాగుంట రాఘవరెడ్డి, జనసేన పార్టీ నాయకులు బెల్లంకొండ సాయిబాబు, ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి దాదాపు పదివేల మంది కార్యకర్తలతో బయలుదేరి ఆంజనేయస్వామి దేవాలయంలో ఎన్డీఏ భాగస్వామ్య నాయకులు 101 టెంకాయలు ఆంజనేయ స్వామి దేవాలయంలో కొట్టారు.

ఎన్డీఏ నాయకుడు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలవాలని పూజలు చేశారు. అనంతరం ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తరువాత ముత్తుములల అశోక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలే ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకువస్తాయని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గిద్దలూరు నుంచి పోటీ చేస్తున్న తనకు మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని ముత్తుముల అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా కార్యకర్తలు కీలక నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం ప్రభుత్వ ఖాజీ రజా బేగ్ మృతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని ధూపం గ్రామానికి చెందిన షేక్ మొగల్ రజాబేగ్ 97 గురువారం తెల్లవారుజామున హైదరాబాదులో మృతి చెందారు. రజాబేగ్ ఆర్ అండ్ బి శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్‌గా మంచి సేవలందించారు. కాగా ముస్లింలకు వివాహాలు జరిపేందుకు ప్రభుత్వం కాజీగా సుమారు 1000 మందికి పైగా వివాహాలు జరిపించారు. ఈయన త్రిపురాంతకం మండలంలోని ప్రతి ఒక్కరిని మంచిగా పలకరించి అందరికీ సువాసన గలిగిన సెంటు రాసేవారు రాజాబేద్ సంతానం అంతా హైదరాబాదులో ఉద్యోగం చేస్తూ అక్కడే కుమారులు కుమార్తెలు నివాసం ఉంటున్నారు వారి దగ్గర ఉంటూ ఈ తెల్లవారు జామున మృతి చెం దారని కుటుంబ సభ్యులు విచారవ దనంతో తెలి యజేశారు. ఈ విషయం తెలుసుకున్న మం డల ప్రజ లంతా ఆయనకు ప్రగాఢ సంతాపం తెలియ జేస్తూ వారి కుటుంబానికి సానుభూతులు కూడా తెలియ జేశారు.

## దద్దాల నామినేషన్‌కు భారీగా తరలిరావాలి: సర్పంచ్ సురేష్ బాబు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్త లు భారీ సంఖ్యల దద్దాల నారాయణ నామి నేషన్ కార్యక్రమానికి వచ్చి కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందికి తగ్గకుండా భారీగా రావాలని ఆయన అన్నారు. కనిగిరి నియోజకవర్గ సర్పంచుల సంఘ అధ్యక్షులు తాతపూడి సురేష్ బాబు కోరారు.

## దద్దాల నామినేషన్‌ను విజయవంతం చేయండి



కనిగిరి, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా తరలి రావాలని వైసీపి యూత్ నా యకులు రామనబోయిన శ్రీనివాస్ కోరారు. 25న ఉదయం 9 గంటలకు కనిగిరి పట్టణం లోని వైఎస్సార్ పార్టీ కార్యాలయం వద్ద నుండి సుగుణా వతమ్మ సెంటర్ మీదుగా భారీ ర్యాలీ అనంతరం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేస్తారని చెప్పారు. వైసీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దద్దాల నామినేషన్‌ను జయప్రదం చేయండి: కటికల



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు కనిగిరిలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వ తేదీ గురువారం కనిగిరిలోని వైయస్సార్ పార్టీ కార్యాలయం నుండి నామినేషన్ వేసేందుకు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్ర మానికి కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి అలానే వెలిగండ్ల మండలం నుండి అత్యధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. జగనన్న సంక్షేమ పాలన సాగాలంటే కనిగిరిలో దద్దాల నారాయణ ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# జగనన్నది పేదల ప్రభుత్వం: మంత్రి సురేష్



టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అన్నది పేదల ప్రభుత్వమని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భారతరత్న అంబేద్కర్ అడుగుజాడలలో బాబు జగజ్జీవన్ రావు భావజాలంతో, మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగనన్న పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని బడుగు బలహీన దళిత పేద వర్గాల ప్రజల కోసం ముఖ్యమంత్రి జగనన్న అహర్నిశలు పనిచేస్తూ రాష్ట్రంలోనే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని జగనన్న పరితపిస్తున్నట్టు తెలిపారు. జగనన్న పరిపాలన సుపరిపాలన అని కొనిఆడారు. పేదల పిల్లలకు ఇంగ్లీషు విద్య ప్రవేశపెట్టిన ఘనత జగనన్నకే దక్కిందని తెలిపారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, చేయూత, ఆసరా, సున్నా వడ్డీ పథకం, డ్వాక్రా మహిళలకు రుణాలు, రైతు భరోసా, వృద్ధాప్య పింఛన్లు తదితర సంక్షేమ పథకాల ద్వారా పేదల బ్యాంకు ఖాతాలోనే నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కొండేపిలో రెండుసార్లు వైకాపా ఓడిపోయినందున అభివృద్ధి పనులు చేయలేకపోయామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కొండేపి ఎమ్మెల్యే అవినీతిలో కూరుకు పోయాడని ఆరోపించారు. గ్రామంలో దళితులకు స్మశాన వాటిక లేకపోవడం బాధాకరమని తెలిపారు. రానున్న ఎన్నికలలో ఒంగోలు వైకాపా పార్లమెంటు చెవిరెడ్డి భాస్కర రెడ్డిని, కొండేపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని తెలిపారు. కొండేపి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీయా లంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి జగన్ అన్న నువ్వు ముఖ్యమంత్రిగా చేసుకో వాలని ఆలకూరపాడు గ్రామస్తులకు మంత్రి సురేష్ పిలిపించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ బిల్లా ఝాన్సీ రాణి, నాయకులు ఏక ప్రభాకర్, గంగుల హరిబాబు, సురేంద్ర రెడ్డి, లకంతోటి కృపారావు, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. తొలుత మంత్రి సురేష్‌కు గ్రామ సర్పంచ్ బిళ్ళ ఝాన్సీరాణి మంత్రి సురేష్‌కు ఘన స్వాగతం పలికి పూలమాలతో సన్మానించారు.

# అట్టహాసంగా మంత్రి నాగార్జున నామినేషన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రకాశం జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి మాజీ శాసనసభ్యులు ప్రస్తుత వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ నామినేషన్ ర్యాలీకార్యక్రమానికి భారీ ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు. సంతనూతలపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. మండుటెండను కూడా లెక్కచేయకుండా తమ ప్రియతమ నాయకుడు డాక్టర్ మేరుగు నాగార్జున నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గజమాలతో స్వాగతాలు పలుకుతూ బాణాసంచా పెద్ద ఎత్తున కాలుస్తూ బ్యాండ్ మేళాలతో, భాజా భజంత్రీలతో, నృత్య కళాకారులతో చీమకుర్తి పట్టణం మారు మ్రోగిపోయింది. యువకులు తమ అభిమాన నాయకుని నామినేషన్ కార్యక్రమాన్ని ఒక పండుగలాగా ఆస్వాదించారు. వృద్ధులు యువకులు పిల్లలు అందరూ ఆనంద ఉత్సాహాలతో ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నందిగం సురేష్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, నాలుగు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ మాజీ సర్పంచ్ టీడీపీలో చేరిక



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, నరసాయ పాలెం గ్రామ వైసిపి మాజీ సర్పంచ్ దోప్పలపూడి పూర్ణ కుమారి టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా టీడీపీ పార్టీ కండువాకప్పుకోని పార్టీ లోకి చేరారు.

## అన్నా సమక్షంలో 20 కుటుంబాలు చేరిక



మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గం ఎస్టేట్‌లో రెండో బ్లాక్లో టిడిపిని వీడి వైసీపీలోకి 20 కుటుంబాలు తేరడం జరిగింది. మార్కాపురం వైఎస్ ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయుడు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరడం జరిగింది.

## 13 మంది అసెంబ్లీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: 112 గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి నాగజ్యోతి ఆఫీస్ నందు బుధవారం 13 మంది నామినే షన్ పత్రాలు దాఖలు చేశారు. వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రెండో సెట్ నామినేషన్ పత్రాలు ఒకరు దాఖలు చేసినారు. తెలుగుదేశం పార్టీ తరపున రెండవ సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇండియన్ యూనియ న్ ముస్లిం లీగ్ పార్టీ తరపున ఒకరు నామినేషన్ పత్రాలు దాఖలు చేశాను. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒకరు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇండిపెండెంట్ తరపు న ఐదు మంది నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. జై భీమ్ రావు భారత్ పార్టీ తరపున ఒకరు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బహుజన సమాజ్ పార్టీ తరుపున ఒకరు సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# టీడీపీ,ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల విజయం కోరుతూ ప్రచారం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ భట్టిప్రోలు గ్రామంలోని తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీ నాయకులు భట్టిప్రోలులో 18వ రోజైన బుధవారం హేమ విఠలేశ్వర స్వామి వారి వీధి తదితర ప్రాంతాలలో,భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి,గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు.తుఫాను ప్రభావంతో డిసెంబర్ నెలలో నష్టపోయిన రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందలేదన్నారు.డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు చేయూతనిధులు బటన్ నొక్కి నాలుగు నెలలు అయినా కూడా అందలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో నాయకులు యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,సంకటి ఉదయ భాస్కంరావు,కనపర్తి సుందరరావు,డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీలరావు,ఆదిన తాండవ కృష్ణ,ఇర్ఫాన్ బేగ్,కౌతరపు శివ నాగేశ్వరరావు,కుంచే శంకర్రావు,పోతన శివ నాగేశ్వరరావు, జవ్వాది సుబ్బారావు,జనసేన నాయకులు యర్రంశెట్టి రవీంద్ర,యర్రంశెట్టి శంకర్, పోతాబత్తుని వెంకటకృష్ణ, ఓబులు శెట్టి రాంబాబు,కొలుసు శ్రీమన్నారాయణ, మాటూరు నాగేశ్వరరావు,మధు,నాగిశెట్టి సుబ్బారావు, ఇంతియాజ్,కుందేటి కోట్లు,కనపర్తి రమేష్,పోకూరి సురేంద్ర,వేల్పూరి వెంకట్రావు,లంకా మురళి,బలిజేపల్లి అర్జునరావు, సుబ్బు,శంషుద్దీన్,యార్లగడ్డ పాండురంగారావు, పునుగుపాటి పున్నారావు,ఆదిన బసవన్నయ్య,ఆదిన తాండవ కృష్ణ, ఇంతియాజ్,కుక్కల గోపి,బడుగు సాంబశివుడు తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముత్తుముల అశోక్ రెడ్డి నామినేషన్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ముందుగా గిద్దలూరు పట్టణంలో నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన భారీ ర్యాలీలో టిడిపి నాయకులు మాగుంట రాఘవరెడ్డి, జనసేన పార్టీ నాయకులు బెల్లంకొండ సాయిబాబు, ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి దాదాపు పదివేల మంది కార్యకర్తలతో బయలు దేరి ఆంజనేయస్వామి దేవాలయంలో ఎన్డీఏ భాగస్వామ్య నాయకులు 101 టెంకాయలు ఆంజనేయ స్వామి దేవాలయంలో కొట్టినారు. అనంతరం ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ వర కు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కార్యా లయం ఏర్పాటు చేసిన రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి నామినేషన్ దాఖ లు చేశారు. తరువాత ముత్తుమల అశోక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలే ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకువస్తాయని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గిద్దలూరు నుంచి పోటీ చేస్తున్న తనకు మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని ముత్తుముల అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో గొట్టిపాటి కుటుంబ సభ్యులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఊళ్ళగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మి నగర్‌లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమెల్యే గొట్టిపాటి నరసయ్య కుమారుడు గొట్టిపాటి భరత్ పాల్గొన్నారు. ఆ గ్రామంలోని ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి నరసయ్య సతీమణి పద్మ, ఆయన కుమారుడు భరత్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మి నగర్‌లో గొట్టిపాటి కుటుంబానికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. స్వర్గీయ మాజీ ఎమెల్యే గొట్టిపాటి నరసయ్య సతీమణి పద్మ, ఆయన కుమారుడు భరత్ వస్తున్నారనే సమాచారం తెలియడంతో ప్రజలు గ్రామ శివారు నుండి ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షంతో గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు దొనకొండ మండలంలో గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం పరిధిలోని దొనకొండ మండలంలో దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని టిడిపి కార్యాలయం ప్రతినిధి తెలిపారు. ఉదయం 8 గంటలకు గంగ దేవ పల్లి,, పెద్దన్న పాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం అరవల్లి పాడు, తెల్ల పాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొంటారు. ఈ ఎన్నికల ప్రచారంలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.



## లక్ష్మి గెలుపు అభివృద్ధికి మలుపు

**- చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం**

**- ప్రజా సేవకే గొట్టిపాటి కుటుంబం అంకితం - భరత్**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గెలుపు దర్శి నియోజకవర్గం అభివృద్ధికి మలుపు అని స్వర్గీయ గొట్టిపాటి నర్సయ్య కుమారుడు గొట్టిపాటి భరత్ అన్నారు. మండలంలోని ఊళ్ళగల్లు పంచాయతీలో భరత్ అయన తల్లి గొట్టిపాటి పద్మ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, యువ తకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాలన్న చంద్రబాబు తోనే సాధ్యం అన్నారు. గొట్టిపాటి కుటుంబం గత నలభై సంవత్సరాలు నుండి ప్రజా సేవలో ఉందన్నారు. మా తాత గొట్టిపాటి హనుమంతరావు, మా నాన్న నరసయ్య, బాబయి రవికుమార్ ప్రజా సేవలోనే ఉన్నారని అన్నారు. మకుటుంబం గురించి మీ అందరికి తెలుసునని మేము మాట ఇస్తే తప్పిన సంఘటన ఈ నలభై సంవత్సరాలలో లేదని ఆ విషయం మీ అందరికి తెలుసునని అన్నారు. ఉల్లగల్లు ఎస్సీ కాలనీలో తప్పేట ఆశీర్వాదంను పరామర్శించారు. గ్రామంలో చిరు వ్యాపారులను పలుకరిస్తూ కూటమి ప్రభుత్వం వస్తే అందించబోయే పథకాల గురించి వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎంపీ అభ్యర్థ మాగుంట శ్రీనివాస రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, జనసేన పార్టీ అధ్యక్షులు తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ముండ్లపాడు పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాత్రి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధా నోపాధ్యాయుడు కె.చెన్న య్య అధ్యక్షతన పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పులి రామచంద్రారెడ్డి అధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యాభివృద్ధికి గ్రామస్థులకృషి అభినందనీయమని అదేవిధంగా దాతల సహకారం స్వంతఖర్చుతో పాఠశాల అభివృద్ధికి పాటుపడుతూ విద్యార్థుల సంక్షేమానికి పాఠశాల వసతుల కల్పనకు కృషిచేస్తున్న పులిబ్రదర్స్ అభినందనీయులని తెలిపారు. ఈసందర్భంగా చిన్నారుల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉగ్ర నామినేషన్‌కు తరలి వెళ్లిన నేతలు

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం కనిగిరిలో ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు టోల్ ప్లాజా వద్ద జెండా ఊపి వాహనాలను భారీ ఎత్తున కనిగిరి తరలి వెళ్లారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి, బొల్లా నరసింహారావు, షేక్ గౌస్ బాషా, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), పువ్వాడి రామకృష్ణ, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, మన్నం రమణయ్య, పందిటి హరీష్, మల్లెబోయిన బాల బ్రహ్మయ్య, ఆవుల రమణమ్మ, మదిశెట్టి రమాదేవి, బొట్ల నాగార్జున, ఆకుపాటి వెంకటేష్, బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి, ఆరెకొండ హరిప్రసాద్, వింజం కొండయ్య, షేక్ సందాని, రహీముల్లా, డీవి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## రోజురోజుకు పెరుగుతున్న టిడిపి గ్రాఫ్

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో సింగరాయకొండ మండలం నుంచి రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయి. మండలంలోని ఊళ్ళ పాలెం పంచాయతీకి చెందిన మాజీ ఎంపీటీసీ తుమ్మపూడి వరలక్ష్మ్మ తనయుడు ఆర్యవైశ్య వర్గానికి చెందిన వైసిపి నాయకుడు తుమ్మపూడి ప్రభాకర్ నేడు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గౌరవం ఉంటుందని, ప్రతి ఒక్కరు కష్టపడి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వచ్చేంతవరకు కష్టపడాలని సూచించారు. మరో 20 రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎంపీగా మాగుంట శ్రీనివాసులరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో బాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, నూతలపాటి కృష్ణ చైతన్య, గొల్లపోతు నాగరాజు తదితరులు ఉన్నారు.



## టిడిపి అభ్యర్థి ఉగ్ర నామినేషన్ విజయవంతంపై ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

**- షేక్ బడే నాయబ్ రసూల్**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం కనిగిరిలో జరిగిన తెలుగుదేశం మిత్రపక్షాల ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ నాయబ్ రసూల్(బడే) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బడే మాట్లాడుతూ కనిగిరి చరిత్రలో రికార్డుస్థాయిలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలువుతున్నట్లు రానున్న ఎన్నికల్లో ఇదేవిధంగా ప్రజలు ఆశీర్వదించి ఉగ్రనరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఎంపీగా సైకిల్ గుర్తు మీద ఓటువేసి గెలిపించాలని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు.



## తెదేపా తీర్థం పుచ్చుకున్న తిమ్మన్నపాలెం ఎస్సీ కాలనీవాసులు

అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిసపాడు మండలం తిమ్మన్నపాలెం ఎస్సీ కాలనీకి చెందిన 12 కుటుంబాలు అన్నంగి అంజయ్య, పసుమర్తి రవి, పసుమర్తి మస్తాన్, అనపర్తి మరియదాసు, తాడిపర్తి రాంబాబు, తాడిపర్తి యెహొషువ, పాలపర్తి ప్రేమ్ కుమార్, చంటి, మహేష్, మరియదాసు, యోహాను, తదితరులు వైకాపా ను వీడి తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వీరందరూ చిలకలూరిపేట లోని ఎమ్మెల్యే ఇంటి వద్ద బుధవారం ఉదయం కలిశారు. ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని వైసిపి పట్ల ప్రజల్లో రోజురోజుకు నమ్మకం పోతుందన్నారు. చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి మేనిఫెస్టో లో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.



## నేడు వైసీపీ అభ్యర్థి దద్దాల నామినేషన్‌కు తరలిరావాలి

**- ముత్యాల నారాయణరెడ్డి**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం ఉదయం కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని వైసీపీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి రావాలని నియోజకవర్గ వైసీపీ ప్రముఖులు, అయ్యలూరి వారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఒక ప్రకటనలో ముత్యాల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధిష్టానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దీవెనలు మాజీమంత్రి బాలినేని ఆశీస్సులు నియోజకవర్గ నాయకుల సహకారంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయుచున్న దద్దాల నారాయణను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని ముత్యాల నారాయణరెడ్డి వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



## కనిగిరి అసెంబ్లీకి 10 నామినేషన్లు

కనిగిరి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు సంభందించి కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం 10 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్ తెలిపారు. కనిగిరి టీడీపి ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తరుపున కుమార్తె ఉహాశ్రీ, కుమారుడు జయసింహారెడ్డి మూడవ సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. అలాగే వైఎస్ఆర్సిపి ఎమ్యెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్ మూడవ సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. అలాగే వైఎస్సార్‌సీపి తరుపున ఎమ్యెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ, యాదవ్ సతీమణి మంజు భార్గవి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరుపున దేవరపల్లి సుబ్బారెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నుండి తాతపూడి ప్రభుదాస్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తరుపున షేక్ అల్లా బక్ష్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా షేక్ మస్తాన్ వలి, షేక్ సుభాహాన్, దొరడ్ల రాజారావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున పందిటి అల్లూరయ్య, ఒక సెట్ వంతున నామినేషన్‌లను ఎన్నికల అధికారి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్‌కు అందజేశారు.



## 12 నామినేషన్‌లు దాఖలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్నికల అధికారి యం.వి.ఎస్ లోకేశ్వరరావు వద్ద వివిధ పార్టీలకు చెందిన 12 మంది బుధవారం నామినేషన్‌లు దాఖాలు చేశారు. దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తరపున కనకం శ్రీనివాసరావు నాలుగోవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తరుపున కర్నా శ్రీను రెండో సెట్ నామినేషన్ వేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పుల్లల చెరువు చిన్న ఒక సెట్ నామినేషన్ వేశారు. డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి తరుపున నాలుగోవ సెట్ నామినేషన్ సోము దుర్గా రెడ్డి వేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థి గా తెనాలి రవి బాబు ఒక సెట్ నామినేషన్ దాకలు చేశారు. రాడికల్ పార్టీ అఫ్ ఇండియా తరుపున కుంచాల కోటేశ్వరరావు నాలుగు సెట్లు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్లూరి కొండా రెడ్డి రెండు సెట్లు నామినేషన్‌లు వేశారు. భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా అరిగెలా శ్రీనివాసులు ఒక సెట్ నామినేషన్ వేశారు. బుధవారం 12 మంది నామినేషన్ లు వేశారని, ఇప్పటికి నామినేషన్‌లు వేసిన అభ్యర్థుల సంఖ్య 28కి చేరిందని ఆర్.ఓయం.వి.ఎస్ లోకేశ్వరరావు తెలిపారు.





# వైసీపీ అభ్యర్థి దద్దాల నామినేషన్‌ను విజయవంతం చేయండి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ నామినేషన్ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు నాయకులు అన్నారు. బుధవారం స్థానిక మండల వైసీపీ కార్యాలయంలో దద్దాల నామినేషన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో తరలిరావాలని అందుకు తగిన ఏర్పాట్లు ఆయా గ్రామాల నాయకులు చూడాలని అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నామినేషన్ దద్దరిల్లే విధంగా చరిత్రలో రికార్డుస్థాయిలో నిలిచేవిధంగా మండలంలోని అన్నివర్గాల ప్రజలు పాల్గొని అభ్యర్థి దద్దాలను



ఆశీర్వదించి నామినేషన్ విజయోత్సవసభగా ఉండేలా ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయ వంతం చేయాలని తెలిపారు. ఈసమావేశంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పీటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల వైసీపీ అధ్యక్షుడు బి.వెంకటయ్య, జెసియస్ కన్వీనర్ బి.తిరుపతిరెడ్డి, సర్పంచులు ముత్యాల భారతి నారాయణరెడ్డి, షేక్ ఖాదరబీబుజ్జి,సిహెచ్ రాధాకృష్ణారెడ్డి, యస్.ఆంథోని, వై.ప్రవీణ్ కుమార్, ఎంపిటిసి ముడుమాల నారాయణరెడ్డి,జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మేకలబాలు, నాయకులు పులిమి ఆదినారాయణ, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, కుక్కల తిరపతయ్య, యం.మొరార్జీ, మునగల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, యల్.ప్రసాద్, బసివి శేఖర్, మన్నేపల్లి రవి, ఇర్ల వీరాంజనేయులు, బత్తుల దేవరాజు, అద్దంకి రమణయ్య, ఖాదర్, డి.రమణయ్య, ఖాజా, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపాతోనే ప్రజా సంక్షేమం

## గరటయ్య కాలనీ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్

అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ అన్నారు. పట్టణంలోని రెండవ వార్డ్ గరటయ్య కాలనీలో ఉమ్మడి కూటమీ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా వారి తనయుడు హర్షవర్ధన్ బుధవారం



సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ 13న జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను తెలుసుకున్న గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తామని, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. వైకాపా పాలనలో ఇంటి పన్ను, ఆస్తి పన్ను, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడమే కాకుండా ప్రజలపై అదనంగా చెత్త పన్ను వేసి ప్రజలపై అధిక భారం మోపాడని మండిపడ్డారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కట్ చేశాడని తెలిపారు. రైతు బంగారు రుణాలపై వడ్డీ రాయితీ, సబ్సిడీతో కూడిన స్వయం ఉపాధి లోన్లు, విద్యున్నతి, నిరుద్యోగ భృతి, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక పథకాలను కనికరం లేకుండా తీసివేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పట్టణ ప్రజలకు పాత పన్ను విధానాన్ని కొనసాగిస్తూ మొట్టమొదటి



తీర్మానం చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం ప్రస్తుత పన్ను విధానంలో భవనంతో పాటు ఖాళీ స్థలానికి లెక్కగట్టి పన్ను వసూలు చేయడం జరుగుతుందని అలా కకుండా ఆ భవనానికి మాత్రమే పన్ను చెల్లించేలా తెలుగుదేశం పార్టీ చట్టం తీసుకొస్తుంది అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మనిషి చనిపోతే చంద్రన్న బీమాతో బాధిత కుటుంబానికి ధీమా ఉండేదని నేడు కేవలం ఆ ఇంటి యజమానికి మాత్రమే బీమా వర్తింపజేసి ఆ కుటుంబాన్ని అనాధగా వదిలేసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మంచినీరు, పారిశుధ్య నిర్వహణ ఖర్చులు లెక్కించి ఆ మొత్తాన్ని ప్రజల నుండి రాబట్టే విధంగా చార్జీలు పెంచుతూ జీవో నెంబర్ 190,197 జీవోలు జారీ చేసింది వైసీపీ ప్రభుత్వం అని అన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ను బాపట్ల ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'మేరుగ' నామినేషన్

### – హాజరైన జెడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే,ఒంగోలు అభ్యర్థి బాలినేని, ఎంపి అభ్యర్థి నందిగం, దర్శి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదురెడ్డి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సంతనూతలపాడు నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగ నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి, ఒంగోలు అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపి అభ్యర్థి నందిగం సురేష్, దర్శి అభ్యర్థి డా.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి హాజరైనారు. ర్యాలీ లో భారీగా బాణా సంచా కాలుస్తూ, బ్యాండ్ మేళాలు, కళాకారుల నృత్యాలతో చీమకుర్తి పట్టణం వైసీపీ శ్రేణులతో జై..జగన్ అంటూ మారుమ్రోగింది. అనంతరం ఆర్.ఓ.కార్యాలయంలో జాయింట్ కలెక్టరు, ఎన్నికల రిటర్నింగ్ అదికారి గోపాలకృష్ణకు మేరుగ నాగార్జున నామినేషన్ పత్రాన్ని అందజేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఒంగోలు అభ్యర్థి బాలినేని శ్రీనివాసులరెడ్డి, దర్శి అభ్యర్థి డా.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి, దుంపా చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# దద్దాల నామినేషన్‌ను విజయవంతం చేయండి

### – మాజీ సర్పంచ్ గొబ్బిళ్ళ శ్రీనివాసులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలో జరిగే వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ నేడు ఉదయం 10 గంటలకు కనిగిరిలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని కనిగిరి నియోజకవర్గం హాజీపురం మాజీ సర్పంచ్ గొబ్బిళ్ళ శ్రీనివాసులు బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరిలోని వైయస్సార్ పార్టీ కార్యాలయం నుండి నామినేషన్ వేసేందుకు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి అలానే హనుమంతునిపాడు మండలం నుండి అత్యధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు జగనన్న సంక్షేమ పాలన సాగాలంటే కనిగిరిలో దద్దాల నారాయణ ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# సాధన చేస్తే లక్ష్యం సులువుగా చేరొచ్చు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: పట్టుదలతో సాధన చేస్తే లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చని శాసన మండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావు సూచించారు. స్థానిక సెయింటాన్స్ కళాశాలలో బుధవారం గ్రూప్-2 అభ్యర్థుల మెయిన్స్ శిక్షణా తరగతుల ప్రారంభానికి ముఖ్య అతిథిగా కెఎస్ లక్ష్మణరావు హాజర య్యారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు అభ్యర్థులకు సిలబస్ పుస్తకాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి శ్యాంసుందర్‌రాజు, డాక్టర్ ఐ బాబురావు, కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్, నిర్వాహకులు పి జయశీలరావు, పి పుష్పరాజ్, డిబిఆర్సి ఏరియా కోఆర్డి నేటర్ వి భగవాన్‌దాస్, ఎం బాబురావు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎం కొండయ్యకు పెరుగుతున్న మద్దతు

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యకు రోజు రోజుకు మద్దతు పెరుగుతూనే ఉంది. మండలంలోని వాడరేవు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పలువురు బుధవారం స్థానిక కొత్తపేట బైపాస్ పక్కన ఉన్న టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్యను పిన్నిబోయిన రామకృష్ణ ఆధ్వర్యంలో వాడరేవు గ్రామ వైసీపీ నాయకులు అరిజిల్లి ప్రసాద్‌తో పాటు 20 కుటుంబాల వారు మద్దతు తెలిపారు. తనకు మద్దతు తెలిపిన వైసీపీ నాయకులకు ఎంఎం కొండయ్య టిడిపి కండువా కప్పి సాధరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కరణం వెంకటేష్ నామినేషన్‌కు పోటెత్తిన జనం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు నామినేషన్‌కు నియోజకవర్గ ప్రజలు పోటెత్తారు. స్థానిక రామకృష్ణా పురం క్యాంపు కార్యాలయం నుంచి భారీ జనసందోహం మధ్య వందలాది వాహనాలతో కరణం వెంకటేష్‌బాబు ప్రజలకు అభివాదం



చేసుకుంటూ వేలాది మంది ప్రజలతో ఆర్డీవో కార్యాలయానికి భారీ ర్యాలీతో చేరుకున్నారు. ప్రముఖ నాయకులతో కలిసి తన నామినేషన్ పత్రాన్ని ఆర్డీవో సత్యనారాయణరెడ్డికి కరణం వెంకటేష్‌బాబు అందజేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు నాకు మద్దతుగా వచ్చినందకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నా మన్నారు. నాన్నగారుని ఆధరించిన విధంగానే ఈ సారి ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు అందరూ నన్ను కూడా ఆధరించి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. వైసీపీ సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందాలంటే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డి తిరిగి అధికారం చేపట్టాలని గుర్తు చేశారు. ప్రజలు తమ అమూల్య మైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యడం బాలాజి, వెంకటేష్‌బాబు సతీమణి కరణం గీత, సోదరి గోరంట్ల సుధారాణి, మల్లెల లలితా రాజశేఖర్, జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, డాక్టర్ హైమా సుబ్బారావు, బీరక సురేంద్ర తదితర నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

# 'పాలపర్తి'కి వై.యస్.షర్మిల భి-పారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్‌కు పిసిసి అధ్యక్షురాలు వై.యస్.షర్మిల భి-ఫారాన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పిసిసి అధ్యక్షురాలు వై.యస్.షర్మిళకు ఎమ్మెల్యే టిజేఆర్ క్షమాపణ చెప్పాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఏపిసిసి అధ్యక్షురాలు, దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వై.యస్.షర్మిళను సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజేఆర్ సుదాకర్‌బాబు నువ్వు నువ్వు అని సంబోందించడాన్ని కాంగ్రెస్ పార్టీ త్రీవంగా ఖండిస్తుందని, గడిచిన ఎన్నికలల్లో టిజేఆర్ సుదాకర్‌బాబు సంతనూతలపాడు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని చెప్పి వై.యస్.షర్మిళ చుట్టూ ఆమె భర్త అనిల్ కుమార్ చుట్టు ఎన్ని మార్లు తిరిగారు జ్ఞాపకం చేసుకోవాలని, టిజేఆర్ సుదాకర్ బాబు వెంటనే రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు వై.యస్.షర్మిళకు క్షమాపణలు చెప్పాలని, సుదాకర్‌బాబు ఎమ్మెల్యే అవడానికి కూడా గత ఎన్నికల్లో వై.యస్.షర్మిళ చేసినటువంటి ఎన్నికల ప్రచారం కాదా అని కాంగ్రెస్‌పార్టీ ప్రశ్నిస్తోంది. కనీసం కృతజ్ఞత లేకుండా వై.యస్.షర్మిళను విమర్శించడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని చీమకుర్తి పట్టణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ పేర్కొన్నారు. విలేకర్ల సమావేశంలో తుమ్మల సుబ్బారావు, గూడూరి ఆదినారాయణ, రాఘవులు, వేల్పుల వెంకటేశ్వర్లు, మద్ది వెంకటేశ్వర్లు, వసంతరాయుడు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఖాలేషా, బొడ్డు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన జగన్ రెడ్డి

## మేదరమెట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: దళితుల గూడును, యువత భవితను, ప్రజా రాజధాని అమరావతిని, పోలవరం కలను కూల్చి జగన్ రెడ్డి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశాడని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రధానంగా తాగునీటి సమస్య తన దృష్టికి రావడంతో పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికి కులాయి కనెక్షన్ ఏర్పాటు చేస్తామని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో బురద రోడ్లను కనుమరుగు చేసి 25 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు వేసిన నాయకుడిని వదులుకొని ఒక్క ఛాన్స్ కారణంగా ఆంధ్రులు అంధకారంలోకి నెట్టవేయబడ్డారన్నారు. పిల్లలున్న అనాథలైన వృద్ధులు, వితంతువులకు పదిరెట్లు పింఛన్లు పెంచి పెద్ద కొడుకులా ఆదుకున్న నాయకుడు, మహిళా సంఘాల ఏర్పాటు చేసి మహిళా శక్తిని గుర్తించి ముందుకు నడిపిన నాయకుడు, క్యాంటీన్ ఏర్పాటు ద్వారా ఐదు రూపాయలకే ఆకలి తీర్చినోడు, పండగలకు కానుకలు ఇచ్చిన చంద్రబాబు నాయుడుకి మళ్లీ పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కూల్చడం తప్ప నిర్మించటం చేతగాని జగన్ చేసినవన్నీ కూల్చి వేతలేనని ఏపీ అభివృద్ధిని రాష్ట్ర ఆర్థిక స్థాయిని, ప్రజాస్వామ్య వ్యవస్థల్ని, దళితుల గూడును, యువత భవితను కూల్చి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా ఎస్సీ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రవేశపెట్టిన విదేశీ విద్యా పథకానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు తొలగించి తన పేరు పెట్టుకున్న అసమర్థ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని అన్నారు. దళితుల కొరకు అనేక ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కొనసాగించిన 26 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారని విమర్శించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవటంతో ఇటు రైతులకు దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు, పజలకు తాగునీరు అందకుండా పోయిందని 200 మందికి పైగా జాలర్లకు జీవనోపాధి లేకుండా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని వైకాపా నేతలకు మాత్రం ఇసుక దోపిడీతో కాసులు కురిపిస్తున్నాయని అన్నారు. జగన్ రెడ్డి అధికారంతో కూడిన అహంకారపూరిత ధోరణిని సాగనంపేందుకు మే 13న ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని శ్రేణులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.

## అట్టహాసంగా నామినేషన్ వేసిన బుర్రా మధుసూధన్‌రావు

### - కార్యక్రమంలో పాల్గొన్న విజయసాయిరెడ్డి, మహీధర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూధన్‌రావు వైకాపా కందుకూరు అసెంబ్లీ అభ్యర్థిగా బుధవారం నామినేషన్ దాఖలుచేశారు. పామూరు రోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి అభిమానులు వెంటరాగా భారీ ర్యాలీతో ప్రభుత్వ ఆసుపత్రి, పోస్టాఫీసు సెంటర్ మీదుగా ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌తో కలిసి వాసనం ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచిపార్టీ శ్రేణులు తరలిరాగా బుర్రా మధుసూధన్‌రావునామినేషన్ దాఖలు చేశారు.



**7 నామినేషన్లు దాఖలు....**

కందుకూరు అసెంబ్లీ స్థానానికి పోటీ పడేందుకు బుధవారం 7 మంది నామినేషన్లు దాఖలుచేశారు. వైకాపా నుంచి బుర్రా మధుసూధన్‌రావు, టిడిపి నుంచి ఇంటూరి నాగేశ్వరరావు రెండో సెట్లు దాఖలుచేయడం జరిగింది. స్వతంత్ర అభ్యర్థులుగా షేక్‌రఫీ, బుర్రా లక్ష్మీ,తానికొండ రాంబాబు,ముచ్చు శ్రీనివాసులు నామినేషన్ దాఖలు చేశారు. బిఎస్‌పి నుంచి పర్రె సత్యనారాయణ నామినేషన్ వేశారు.

## ఆకట్టుకున్న ముక్కు ఉహాశ్రీ ప్రసంగం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి అసెంబ్లీ టీడీపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో ఆయన కుమార్తె ప్రసంగం ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంది. నా పేరు ఊహాశ్రీ నాకు 5 ఏళ్ళు వయసు, నా తమ్ముడు జయసింహారెడ్డికి 2 ఏళ్ల వయసు నుంచే నాన్న మాకు అందుబాటులో ఉండలేదు. నాన్న మా ఇద్దరితో ఉండే దాని కంటే ఎక్కువగా కనిగిరి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్నారు. నాన్న నా బర్త్ డేకు మీరు తప్పనిసరిగా రావాలి అన్నాను. నాన్న మీ పెళ్లి రోజు కేక్ తెచ్చి పెట్టాము రండి నాన్న.. అని ఇంటిల్లపాది అడిగాము. ఇలా నాన్నను ఎన్నోసార్లు అడిగాను. ప్రతి సారి కనిగిరిలో వున్నాను అమ్మా. ఐ క్యాంపు వుంది. పార్టీ మీటింగ్ వుంది. నేను కనిగిరిలో ఉండాలి. రాలేను అని అన్నారు. ఆ సమయంలో ఎంతో బాధ పడ్డాను. నాన్న రాలేదని అప్పుడు బాధ పడ్డాను అయితే ఇక్కడ ఈ 4 రోజులుగా ఇక్కడ తిరిగితే తెలిసింది. ఇప్పుడు..ఇప్పుడు మాత్రం నాకు ఎంతో గర్వంగా వుంది. మా నాన్న ప్రజల కోసం పని చేస్తున్నారని మా కంటే మా నాన్న అవసరం, ఆసరా ఈ కనిగిరి ప్రజలకి అవసరం అని ఐ లవ్ యు నాన్న ఐ లవ్ యు నాన్న అని అన్నారు.



## చంద్రశేఖర్ నామినేషన్‌కు తరలిన పార్టీ శ్రేణులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యేఅభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ నామినేషన్ వేసేందుకు త్రిపురాంతకం మండలం నుండి వేల సంఖ్యలో ఎర్రగొండపాలెం వెళ్లారు. త్రిపురాంతకం మండలంలోని 24 గ్రామ పంచాయతీల నుండి ప్రతి గ్రామం నుండి వాహనాల్లో ఎన్నడూ లేని విధంగా అధిక సంఖ్యలో జై జగన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలతో ఆనందోత్సాహాలతో మినీ లారీలు కార్లు మోటార్ సైకిల్ పై వైకాపా పార్టీ జెండాలను వాహనాల కుకట్టుకుని విజయం మనదే అంటూ నినాదాలతో త్రిపురాంతకం మండల వైకాపా పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకట సుశీల, పిచ్చి యాదవ్, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు జాన్ పాల్, సొసైటీ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జై జగన్ తాటిపర్తి చంద్రశేఖర్ మన ఓటు అంటూఎర్రగొండపాలెం నామినేషన్‌కు తరలి వెళ్లారు. మునుపెన్నడూ లేని విధంగా 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం, వైకాపా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేసవిని కూడా లెక్కచేయకుండా నామినేషన్లకు తరలి వెళ్లడం చెప్పుకో తగిన విశేషం. వేల సంఖ్యలో తరలి వెళ్లడంలో ఏ పార్టీకి ఆ పార్టీ వారు ఉత్సాహంతో ఉన్న గెలుపు ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే మరి.



## ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం గుదిబండగా మారింది

### - గొట్టిపాటి కమల కిషోర్

బల్లికురవ మేజర్ న్యూస్: మండలంలోని వెలమ వారి పాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా బుధవారం గొట్టిపాటి కమల కిషోర్ ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ సూపర్ సిక్స్ పథకాలు అయిన ఆడబిడ్డల్ని మహాశక్తిగా రూపొందిచేందుకు మహాశక్తి పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,18-నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500,ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు, యువగళం ద్వారా యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి మరియు 20 లక్షల ఉద్యోగాల భర్తీ,రైతులకు ఏడాదికి రూ. 20 వేలు,బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం,కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు,పూర్ టు రిచ్ తో పేదల్ని ధనికులు గా చేసేందుకు చంద్రబాబు తీసుకు వచ్చిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. అధికారంలోకి రాకముందు పేదలను ఆదుకుంటామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బాదుడే బాదుడు అంటూ అన్ని వర్గాల ప్రజలను ఆర్థిక భారం మోపారన్నారు.రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించారన్నారు, యువతకు ఉపాధిలేక ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని అన్నారు.వైకాపా అధికారం చేపట్టిన నాటినుంచి ఎస్సీ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని,టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు రద్దుచేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి,బిజెపి,జనసేన నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.



## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన దస్తావేజు లేఖరి భాను

పొదిలి రూరల్ ,మేజర్ న్యూస్ : మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పట్టణానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ పావులూరి భాను ప్రసాద్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మార్కాపురం రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనా కు నామినేషన్ పత్రాలు అందజేశారు.పొదిలి నుండి ఇప్పటివరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎవ్వరు పొటి చేయలేదని,ఇది శుభపరిణామంగా ప్రజలు భావిస్తున్నారు.



## ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుంది

### ఎన్నికల ప్రచారం లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా

పొదిలి,మేజర్ న్యూస్: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత సిఎం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబులు అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మగుంట,అక్కచెరువు,జువ్వలేరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళలో ఇచ్చిన వాగ్దానాలను నూరు శాతం అమలు చేసి ఓట్లు అడిగేందుకు జగన్ వస్తే, ప్రజలకు అబద్దపు మాటలు చెప్పి చంద్రబాబు కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమరిచారు.తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్రెడ్డినపి ఎంపిగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన అన్నాకు ఆయా గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.మహిళలు తిలకం దిద్ది హారతులు పట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కెవిరమణారెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి ,క్లాస్వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరి,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు, మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, సర్పంచ్లు అంబవరపు తరపతర్డె, చేరెడ్డి సుబ్బారెడ్డి, శనగల సుదాకర్రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, అంబవరపు నారాయణరెడ్డి, కొండారెడ్డి, పాపిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళల అభివృద్ధి వైసిపిలోనే సాధ్యం

### -ఎనికల ప్రచారంలో అన్నా కోడలు అన్నా అనూష

పొదిలి, మేజర్ న్యూస్: మహిళల అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని అన్నా రాంబాబు కోడలు, అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా అన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ బుధవారం స్తానిక విశ్వనాధపురంలో అన్నా అనూష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్రెడ్డిని, ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, షేక్ మస్తాన్వలి, మునీర్, షేక్ నూర్జహాన్ బేగం, మండల దోర్నాల వరలక్ష్మమ్మ, మాజీ ఎంపిటిసి షేక్గాసియాబేగం, తాతా లక్ష్మి సింధూరి, తాతా హరిత,తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ, దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి,దే విరె డ్డి రమాంజనేయులు,వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ, ఎం శ్రావణి, పుష్ప, ఉడుముల రమణమ్మ, పద్మ,దోర్నాల మౌనిక, లక్ష్మి ,దింటకుర్తి ప్రసన్న, రాములేటి ఖాదరున్నీసా తదితరులు పాల్గొన్నారు.







జన హోరు మధ్య డిజె నామినేషన్

జనసంద్రంగా మారిన ఒంగోలు నగరం

వేలాదిగా తరలివచ్చిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు

మినీ స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు పోటెత్తిన జనం

నాయుడుపాలెంలో తల్లిదండ్రులు ఆశీస్సులు,

పలు ఆలయాల్లో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు

విక్టరీ సింబల్ చూపిస్తూ కాన్వాయ్‌పై కదిలిన దామచర్ల, మాగుంట

ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థిగా

దామచర్ల జనార్ధన్ నామినేషన్ దాఖలు

ప్రజలంతా మావెంటే, మా గెలుపును ఆపలేరు

ఒంగోలులో నిలిచిన అభివృద్ధిని పరుగులు తీయిస్తాం

ప్రతీ రోజు మంచి నీరు, పోతురాజు కాలువ పూర్తి, పేదలందరికి ఇళ్ళు

మీడియాతో కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్

# ఒంగోలు గడ్డ..దామచర్ల అడ్డ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు గడ్డ, దామచర్ల అడ్డాగా మారింది. జన హోరు మధ్య దామచర్ల జనార్ధన్ నామినేషన్ వేశారు. టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు వేలాదిగా తరలిరావడంతో ఒంగోలు నగరం జన సంద్రంగా మారింది. ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్ధిగా దామచర్ల జనార్ధన్ నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 9గంటల నుండే నగరంలో హడా హుడి మొదలైయ్యింది. టిడిపి, జనసేన, బిజేపి శ్రేణులు ఐక్యతతో కదం తొక్కారు. ఒంగోలు నియోజకవర్గవ్యాప్తంగా పార్టీల శ్రేణులు ఒంగోలుకు తరలివచ్చారు. వేలాదిగా ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా దామచర్ల జనార్ధన్ దంపతులు స్వగ్రామమైన నాయుడుపాలెంలో తల్లి దండ్రుల ఆశీస్సులను తీసుకున్నారు. అనంతరం ఒంగోలులోని దేవాలయాల్లో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మినీ స్టేడియం వద్దకు చేరుకొని ర్యాలీలో పాల్గొన్నారు. కాన్వాయ్‌పై దామచర్లతో పాటు ఎంపి అభ్యర్ధి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డిలతో పార్టీ మూడు పార్టీల ముఖ్యనేతలు ఉన్నారు. దామచర్ల, మాగుంటలు విక్టరీ సింబల్‌తో ప్రజలకు అభి.వాదం చేశారు. మినీ స్టేడియం నుండి జన సంద్రోహం మధ్య అభ్యర్ధుల కాన్వాయ్ సాగింది. టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీల జెండాలు రెపరెపలాడాయి. మహిళా నేతలు ఉత్సాహంగా ర్యాలీలో కనబడ్డారు. ర్యాలీగా వెళ్లి దామచర్ల జనార్ధన్ ఒంగోలు అసెంబ్లీకి నామినేషన్ దాఖలు చేశారు. దామచర్ల సత్య మరో సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. ఈ ర్యాలీలో జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి పి.వి శివాజీయాదవ్, బీజేపి ఒంగోలు అసెంబ్లీ కోకన్వీనర్ ఐ.సీతారామయ్య, కటారి సుధాకర్ యాదవ్, కాటా రాధాకృష్ణ మూర్తి, విజయ్ మోడీ, టిడిపి, జనసేన ముఖ్య నేతలు పాల్గొన్నారు.

**మాగెలుపునకు ఆపలేరు: దామచర్ల జనార్ధన్**

జనమంతామావెంటే, మాగెలుపును ఎవ్వరూ ఆపలేరని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మీడియా పాయింట్ వద్దకు వచ్చి మాట్లాడారు. టిడిపి గెలుపును ఆప లేరన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారు, చంద్రన్న పాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలో జగన్మోన్‌రెడ్డి చేసిందేమి లేదు, ఒంగోలులో బాలినేని చేసిందేమి లేదన్నారు. ఒంగోలులో చివరదిశలో ఉన్న పనులు కూడా బాలినేని చేయలేకపోయారన్నారు. వచ్చేది మాప్రభుత్వమే. అధికారంలోకి రాగానే ఒంగోలులో ప్రతీ రోజు మంచి నీళ్ళు అందిస్తామన్నారు.

పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు పూర్తి చేస్తాము, అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జీల పనులు పూర్తి చేస్తామన్నారు. నిరు పేదలందరికి రెండు సెంట్లు భూమి ఇస్తామని, ఇళ్ళు లేని వారికి నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. 80శాతం నిర్మాణ దశలో మిగిలిపోయిన టిడ్కో గృహాలను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. పేదల సొంతింటి కలను తాము సంపూర్ణంగా పూర్తి చేస్తామని దామచర్ల అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తండ్రి, కొడుకుల అవినీతి లెక్కలు తేలుస్తామని దామచర్ల హెచ్చరించారు. దామచర్ల వెంట జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి ఒంగోలు అసెంబ్లీకన్వీనర్ యోగయ్య యాదవ్, యక్కల తులసీరావులు ఉన్నారు.







# అవినీతితో ప్రారంభించిన పార్టీని అంతం చేయడమే కూటమి లక్ష్యం:అనగాని

రేపల్లె మేజర్‌న్యూస్: అవినీతి పునాదులపై పార్టీని స్థాపించి అబద్ధపు వాగ్దానాలతో రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు బుధవారం నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ర్యాలీ అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారం కొలచడం ద్వారా ప్రారంభించారని నేటికీ కొలచడాలు తప్పితే కట్టడాలు ఏమి నిర్మించలేదని హెద్దేవ చేశారు మూడు రాజధానుల పేరుతో మోసపు మాటలు చెప్పి రాష్ట్రాన్ని మూడు ముక్కలాటగా ఆడుకుంటున్నారని ఎలాంటి దుర్మార్గపు పాలనను అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు జగన్ రెడ్డి టీం సిద్ధపడిందని వారు ఓట్లు అడగటానికి గృహాలకు వస్తే అభివృద్ధి గురించి నిలదీయాలని కోరారు రాష్ట్రంలో ఇసుక కొరత ద్వారా భవన నిర్మాణ కార్మికులను రోడ్డుపాలు చేశారని వెయ్యి రూపాయల నుండి ఇసుకను రూ.7,000 చేసి తాడేపల్లి ఖజానాను నింపుకుంటున్నారని ఆరోపించారు అధికారులకు రాగానే మద్యం రద్దు చేస్తానని చెప్పి నేడు సర్కారు మాత్రమే మద్యం అమ్మడం అంతేకాకుండా అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో చిన్న షాపు వారు కూడా డిజిటల్ పేమెంట్ చేస్తుంటే జగన్ రెడ్డి తన కళ్యాణాన్ని నింపుకునేందుకు మద్యం దుకాణాలలో డబ్బులు మాత్రమే తీసుకుని మద్యం అందించడం ఆయన అవినీతికి మరో నిదర్శనం అన్నారు ప్రభుత్వ ఉద్యోగులు వారు దాచుకున్న డబ్బులను కూడా వారికి ఇవ్వడానికి నానా తిప్పలు పెడుతూ వారి జీతాలు కూడా సక్రమగా అందించలేని పరిపాలన కొనసాగిస్తున్నారు నిరుద్యోగ యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేశారని రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చి తన ఖజానాను నింపుకుంటున్నారని ఆరోపించారు బటన్ నొక్కి ప్రజలను నెత్తిన పన్నుల బాదుడు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ ను వచ్చే ఎన్నికల్లో ఓటు బటన్ నొక్కి గద్దె దింపాలని గ్రామ ప్రజలను కోరారు. యువతకు ఉపాది కల్పించడమే టిడిపి లక్ష్యమని, మహిళల అభివృద్ధి ధ్యేయమని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగాలంటే కేవలం టిడిపి తోనే సాధ్యమని హామీ ఇస్తూ అమూల్యమైన రెండు ఓట్లను ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థికి, రెండవది బాపట్ల ఎంపీ అభ్యర్థి టి. కృష్ణ ప్రసాద్ కు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు

## అంబరాన్నంటిన అనగాని నామినేషన్ పర్వం

పట్టణంలో స్థానిక శాసనసభ్యులు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ నామినేషన్ పర్వం అంగరంగ వైభవంగా జరిగింది పట్టణం పసుపు మయంగా మారింది ముందుగా అనగాని తెలుగింటి ఆడపడుచులు గృహలక్ష్మీ దేవతలుగా భావించే ఆడపడుచులు హార టతులు ఆశీర్వచనాల తీసుకొని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ జన సమూహాల మధ్య ర్యాలీగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి, లక్ష్మీ టాకీస్, బస్టాండ్, మున్సిపల్, తాలూకా కార్యాలయం మీదుగా భారీ ర్యాలీతో రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి చేరుకుని రెండు సెట్లు నామినేషన్ రిటర్నింగ్ అధికారి డివిజనల్ రెవెన్యూ అధికారి హేలా షారోన్‌కు దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కఛాన్స్ అంటూ





అధికారంలోకి వచ్చిన రాష్ట్రాన్ని 30సంవత్సరాల అభివృద్ధిని వెనక్కి తీసుకువెళ్లాడని, రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిని గెలిపించాలని కోరారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని, రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగి పోయాయని, ముఖ్యమంత్రి జగన్‌ను వచ్చే ఎన్ని కల్లో ఓటు బటన్ నొక్కి గద్దె దింపాలని కోరారు. యువతకు ఉపాది కల్పించడమే టిడిపి లక్ష్యమని, మహిళల అభివృద్ధి ధ్యేయమని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగాలంటే కేవలం టిడిపి తోనే సాధ్యమని హామీ ఇస్తూ అమూల్యమైన రెండు ఓట్లను ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థికి, రెండవది బాపట్ల ఎంపీ అభ్యర్థి టి. కృష్ణ ప్రసాద్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో ఆయన అధ్యక్షతన నియోజకవర్గస్థాయి పోస్టల్ బ్యాలెట్ అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఈనెల 26 వరకు ఉన్నందున సంబంధిత అప్లికేషన్లను సిబ్బంది నుంచి పూర్తిస్థాయిలో సేకరించాలని చెప్పారు. ఈ దిశగా ఇప్పటికే సేకరించిన దరఖాస్తులను సంబంధిత నియోజకవర్గాల వారీగా అధికారులు పరస్పరం బదిలీ చేసుకున్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఆర్. శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ల జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తాటిపర్తి చంద్రశేఖర్ నామినేషన్‌కు పోటెత్తిన జనం

## - ప్రత్యేక ఆకర్షణగా బాలినేని, చెవిరెడ్డి, జంకే






యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ నామినేషన్ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తాటిపర్తి అభిమానులు భారీగా యర్రగొండపాలెంకు తరలివచ్చారు. యర్రగొండపాలెం క్యాంప్ కార్యాలయంలో తాటిపర్తి తన భార్య, తన కుమార్తె, సోదరుడుతో కలిసి ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బయలుదేరిన తాటిపర్తికి మహిళలు హారతులిచ్చి, దిష్టితీసి ఆశీర్వదించారు.కార్యాలయం నుంచి భారీ జన సంద్రంతో బయలుదేరి వైఎస్సార్ కూడలి వద్దకు చేరుకుని అక్కడ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జంకే వెంకటరెడ్డి ,యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్. ముందుగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ చేస్తున్నాను అంటే అది కేవలం వాసన్న పట్టుదల కృషితో జగనన్న మాటతో అని తాటిపర్తి అన్నారు. నేను ఇక్కడనే ఇల్లు కట్టుకుని ఉంటా ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతాను మీ అందరి చల్లని దీవెనలు ఆశీర్వాదాలు నామీద ఉంచాలని ఉంచి అఖండ మెజారిటీతో నన్ను ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ని గెలిపించాలని కోరారు.తన నామినేషన్ కార్యక్రమానికి ఎండను కూడా లెక్క చేయకుండా ఇంత భారీగా తరిలి వచ్చినందుకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.మీరిచ్చిన ఈ గౌరవంతోనే అనతి కాలంలోనే నాకు గుర్తింపు వచ్చింది. మీరంతా ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేసి యర్రగొండపాలెంను రాష్ట్రంలోనే నంబర్‌వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుత అని యర్రగొండపాలెం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. అనంతరం బాలినేని మాట్లాడుతూ పులివెందుల తరువాత రెండవ పులివెందుల యర్రగొండపాలెం 2019 ఎన్నికల కంటే అత్యధిక మెజారిటీతో ఈ యర్రగొండపాలెంలో చంద్రశేఖర్ ని ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ని గెలిపించి మళ్ళీ జగనన్నని ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. యర్రగొండపాలెం ప్రజలు మా మీద చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు మీయందరి ఆశిస్సులతో ఎంపీగా నన్ను ఎమ్మెల్యేగా చంద్రశేఖర్‌ని గెలిపించాలని కోరారు.అనంతరం యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కార్యాలయంలో నామినేషన్ వేశారు. ముందుగా ఆయన యర్రగొండపాలెం వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి చేరుకొని అక్కడ నుంచి వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంకు చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశీస్సులతో నామినేషన్ వేస్తున్నానని తెలిపారు. ప్రజల నుంచి ఆశీస్సులు ఉండాలని కోరారు.

## టిడిపిని వీడి 13 కుటుంబాలు ఎమ్మెల్యే అన్నా సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిక

మార్కాపురం, మేజర్ న్యూస్: మార్కాపురం మండలం వేములకోట గ్రామ పంచాయతీ పరిధిలోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన 13 కుటుంబాల టీడీపీ మద్దతుదారులు పార్టీని వీడి వైసీపీ నాయకులు జంకే వెంకట నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే



అభ్యర్థి అన్నా రాంబాబు గారి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లో ఎమ్మెల్యే అన్నా నివాసంలో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా పార్టీ కండువాలు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు గారి విజయానికి కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో తిరుమలరెడ్డి కాశిరెడ్డి, టి. మోహన్ రెడ్డి,ఓబుళదిన్నె పాపయ్య, ఓబుళదిన్నె శ్రీనివాసులు, గుమ్మా చిన్న ఆవులయ్య, జి. కొండయ్య, గొట్టేముక్కల కోటయ్య, వెంకటేశ్వర్లు, మేడికొండ నారాయణ, ఓబుళదిన్నె వెంకట్, తిరుమలరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గుంజే వెంకట రత్నం, జి. వెంకటేశ్వర్లు లు చేరారు. అనంతరం వారికీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సభ్యులు నంద్యాల వీరయ్య, సర్పంచ్ గుంజే గురవయ్య, నాయకులు జి. లక్ష్మి రెడ్డి, జంకే వెంకటేశ్వర రెడ్డి, జంకే మోహన్ రెడ్డి, ఆవులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సయ్యద్ జావిద్ అన్వర్

మార్కాపురం, మేజర్ న్యూస్: నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ను సయ్యద్ జావిద్ అన్వర్ ఎట్టకేలకు సాధించుకున్నారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ఈయన బీఫామ్ అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదట ఎస్ కే సైదా ను ఆ పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈయన నామినేషన్ కూడా దాఖలు చేశారు. అయితే ఆకస్మికంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సైదా ను తొలగించి సయ్యద్ జావిద్ అన్వర్ కు ఎమ్మెల్యే టికెట్ ను కేటాయించింది.



## సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

దర్శి, మేజర్‌న్యూస్: వచ్చే నెలలో జరిగే సాధారణ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ దిశగా బుధవారం సాయంత్రం తాళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామంలో ఎన్నికల నియమావళిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు ఆటంకాలు కలుగకుండా ఇప్పటికే కొందరి పైన బైండోవర్ చేశామన్నారు. అర్హులందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చూస్తున్నామని, అందుకే జిల్లా ఎస్పీ అయిన తాను ఈ గ్రామంకు వచ్చానన్నారు. గ్రామంలో అవసరమైన భద్రత చర్యలు చేపట్టడంతో పాటు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను జిల్లా యంత్రాంగం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ఓటు హక్కును అర్హులందరూ వినియోగించుకోవాలని ఎస్పీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 85 సంవత్సరాలు దాటి పోలింగ్ కేంద్రానికి రాలేని వారు ఇంట్లో నుంచే ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని తెలియజేసారు. ఎన్నికల నియమావళిపై అవగాహనతో కల్పించడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా ఎదుర్కొనేలా స్వాట్ టీము యాక్షన్ డ్రిల్ మరియు నిరాయుధ పోరాటం డ్రిల్ నిర్వహించింది. కార్యక్రమంలో దర్శి డి.ఎస్.పి. అశోక్ వర్ధన్, సీ.ఐ షమీవుల్లా, అధికారులు పాల్గొన్నారు.



## సామాజిక సమస్యలపై విద్యార్థులు పోరాడాలి

### - ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సామాజిక స్పృహను కలిగి ఉండి సామాజిక చైతన్యంలో భాగస్వాములు కావాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు అన్నారు. ఏ.కే.యూలోని ఆయన ఛాంబర్‌లో జరిగిన ఎన్.ఎస్.ఎస్ సర్టిఫికెట్ల ప్రధానోత్సవంలో ప్రొఫెసర్ హరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు తప్పకుండా మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత, నిరక్ష్యరాస్యత నిర్మూలన, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, రక్తదాన శిబిరాల ఏర్పాటు వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు మరింతగా దగ్గర కావాలని ఆయన సూచించారు. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తప్పని సరిగా పర్యావరణ పరిరక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని ఒకొక్కరు కనీసం 1000 మొక్కలను నాటాలని కోరారు. అంతే కాకుండా ప్రపంచ మానవాళి వినాశనానికి పెనుభూతంగా తయారైన ప్లాస్టిక్‌ను తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్క ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తప్పకుండా వ్యక్తి గత వికాస అభివృద్ధి కోసం పాటు పడాలని, అది ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల అమలు ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకేయూ స్టూడెంట్స్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ అంచుల భారతీ దేవి, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సాయి శరణ్య, ప్రియాంక, భాస్కర్, అజయ్ తోపాటు మరికొంత



## అన్నా రాంబాబు సతీమణి దుర్గా కుమారి నామినేషన్ దాఖలు

మార్కాపురం, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం వైకాపా అభ్యర్థి అన్నా రాంబాబు సతీమణి దుర్గా కుమారి బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ చేసిన పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. వీరితో పాటు కె.కె మిట్ల ఎం.పి.పి మురబోయిన మురళీకృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.



## గ్రామాల్లో పోలీసులు కవాతు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: వచ్చే నెల 13న జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా త్రిపురాంతకం పోలీస్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ఎస్సై సాంబ శివయ్యలు తమ సిబ్బందితో ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప్రజలకు సూచనలు ఇస్తూ



పురవీధుల్లో పోలీసులతో కవాతు చేశారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికలవేళ ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు అన్నారు. ఈ విషయంలో ఏ పార్టీ వారైనా ఎంతటి వారైనా చట్ట వ్యతిరేక చర్యలు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రతి గ్రామంలో ముందస్తుగా అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గతంలో ఘర్షణలు గొడవలు పడిన వారి వివరాల ప్రకారం సమస్యాత్మక గ్రామాల్లో వివరాలు సేకరించి ఎలాంటి ఘర్షం జరగకుండా ముందస్తుగా బైండ్ ఓవర్‌గా సంతకాలు సేకరించారు.

## టిడిపిలో చేరిన పలువురు వైకాపాకు మద్దతు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయతీ బాలుపల్లి గ్రామానికి చెందిన పలువురు మంగళవారం టీడీపీ అభ్యర్థి ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరినవారిలో కొందరు తెలియక పొరపాటున టిడిపి కండువాలు వేసుకున్నట్లు తాము వైకాపాకు పూర్తి మద్ధతు ఇస్తున్నట్లు దద్దాలనారాయణ యాదవ్ గెలుపుకోసం కష్టపడతామని తెలిపినట్లు బోయమడుగుల సర్పంచ్ బొట్లాచిరంజీవి తెలిపారు. బుధవారం బాలుపల్లి గ్రామానికి వెళ్లి గ్రామస్థుల సమక్షంలో టిడిపిలో చేరినవారితో మాట్లాడగా కొందరు వైసిపి కండువాలు వేసుకుని తిరిగి వైసీపీలొనే ఉంటామని వైసిపి అభ్యర్థులకు పూర్తిసహకారం అందిస్తామని తెలిపి జైజగన్ జై దద్దాల అని నినాదాలు చేసినట్లు సర్పంచ్ చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతును పరామర్శించిన డాక్టర్ లలిత్, మాగుంట

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం, తాళ్లూరు మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో టీడీపీ నాయకులు పొలంరెడ్డి సూరరెడ్డి సుబాబుల్ తోట సుమారు 10 ఎకరాలు కాలిపోవటం జరిగినది. విషయం తెలుసుకున్న డాక్టర్ లలిత్ సాగర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు మాగుంట రాఘవ రెడ్డి బొద్దికూరపాడు గ్రామానికి వెళ్లి ఆ రైతుని పరామర్శించారు.



